Reg. No.M. 4479.

విడిప్రతి 2 అణాలు.

ప్రసిద్ధి చెందిన
తిలక్ మార్కు విస్కి యింగువనే వాడండి.
వాసనకున్నూ, రుచికిన్నీ శ్రేష్ఠమయినది.
అన్ని చోట్ల దొరకును.
గోపాల్జి చాంప్సి అండ్ కంపెనీ,
ఇంగువ మర్చెంట్సు,
హెడ్డాఫీసు: బొంబాయి. 80, గోవిందప్ప నాయక్ వీధి, మదరాసు. బ్రాంచి: మధుర.

ఆంధ్రపత్రిక
316843
Founder: K. NAGESWARA ROW. WEEKLY EDITION
Vol. 39. | ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 22-6-47, సర్వజిత్ సం॥ ఆషాఢ శు॥ చవితి —NO 42

READYMADE DRESS
TRADE→ B.D.M. PRODUCTS MADRAS ←MARK
Visit BENGAL DRESS MFG CO T'NAGAR, MADRAS.
వ్యాపార భాగస్వాములకు:
కే. వి. గోపాలరావు, గాంధీనగర్ - బెజవాడ.

విభజనే నిర్ణయించినందుకు ముస్లిం బెంగాల్ విచారపడదట

సమైక్య స్వతంత్రరాష్ట్రాన్ని వెన్నులో పొడిచారని సురవర్ది ప్రకటన

కలకత్తా, జూన్ 20: "ఈ విషాదాంతఘట్టం సమాప్తమైంది. సర్వస్వతంత్ర సమైక్య బెంగాలును వెన్నులో పొడిచారు. ఇక బెంగాలు త్వరలోనే విభాగితమౌతుంది. ఈ విభజన నిర్ణయానికి ముస్లింబెంగాల్ యేమాత్రమూ విచారపడ నవసరంలేదు." అని బెంగాలు ప్రధాని సురవర్ది బెంగాలు విభజన నిర్ణయాన్ని పురస్కరించుకొని ఒక పత్రికాప్రకటన చేశాడు.

"అన్యులు ప్రమేయం కల్పించుకోకుండా మమ్మల్ని మాకువదలిపెడితే, సమైక్య బెంగాలునే మేము ఎంచుకొని ఉండేవారం. మా సాధనసంపత్తిని వినియోగించుకొని, బెంగాలును ప్రపంచదేశాలలో అభ్యుదయకరమైన సౌభాగ్యవంతమైన దేశంగా నిర్మించగలిగేవాళ్లము. కాని బెంగాల్ ప్రజానీకమంతా చేయీ చేయీ కలిపి సమైక్యతతో పురోగమించే అదృష్టం పట్టలేదు.

"పోతే యిప్పుడు ముస్లింబెంగాల్ తన కాళ్లపై తాను నిలబడగలిగి, సమున్నత శిఖరాల్ని అధిరోహించే స్థాయినిపొందాలి"

"మాకు దక్కిన పాకిస్థాన్ ఎంత కరచ్ఛేదితమైనప్పటికీ, ఎంత దౌర్భాగ్యకరమైనప్పటికీ, పనికిమాలినదైనప్పటికీ, దానినే మేము సంతోషపూర్వకంగా స్వీకరిస్తాం. పాకిస్థాన్ సాధ్యమ ఫలితంగా, ముస్లింజాతి తనఆత్మను తాను సంరక్షించుకోగలిగింది. ఒక ప్రతిభావంతమైన స్థానాన్ని ఆక్రమించుకోగలిగింది. కాలక్రమేణా ముస్లిం జాతి ప్రతిభ జేగీయమానంగా వెలుగొందుతుంది. సంపూర్ణాధికృతగల హిందుస్థాన్, ఉదయాద్రి ... లకు ప్రాప్తించవలసిన దౌర్భాగ్యం మాకు తొలగింది.

"పాకిస్థాన్ అంతర్భాగంగా ముస్లింబెంగాలకు ఆహారసప్లయి కావలసినంతగా ఉంది. జనపనార పంట విషయంలో

[4 పేజి చూడుడు]

పంజాబు ప్రజలు తమ ప్రాంతాలను వదలరాదు

గాంధీజీ సలహా

న్యూఢిల్లీ, జూన్ 20: ఈరోజు ప్రార్థన ఉపన్యాసములో గాంధీజీ పంజాబురాష్ట్రాన్నిగురించి చెప్పినాడు. "ఆ దురదృష్టపు రాష్ట్రములో బాధలు పడుతూఉన్న వారు ఆ ప్రాంతాలను వదిలిపెట్టి పోరాదు. ధైర్యముతో అక్కడనే, ఉండవలెను. భయములేకుండా ఉండడానికి పంజాబువారు ఆయుధాలు ఇవ్వవలసిందనీ మందుగుండు సామాను ఇవ్వవలసింది అనీ కోరుతూ ఉన్నట్లు విన్నాను. ఇది నిజమే అయినట్లయితే, ధైర్యసాహసాలకు ప్రసిద్ధికెక్కిన పంజాబీలు తమ ధైర్యసాహసాలను కోలుపోతున్నారని అనుకొంటాను."

ప్రజా పరిషత్తుకు మైసూరు ప్రతినిధివర్గం

దివాను నాయకత్వాన ఆరుగురు అనధికారులు

న్యూఢిల్లీ, జూన్ 20: ప్రజాపరిషత్తులో పాల్గొనే మైసూరు ప్రతినిధివర్గంలో 6 గురు అనధికారులూ, ఒక్క అధికారీ ఉంటారని తెలుస్తోంది.

పరిషత్తుయొక్క నరేంద్రమండలియొక్క సంప్రతింపు సంఘాల మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారం మైసూరు ప్రతినిధులలో అధమపక్షం ముగ్గురైనా ప్రజలు ఎన్నుకోవాలి.

పరిషత్ప్రతినిధులు ముగ్గురినీ ఎన్నుకొనేటందుకు మైసూరు శాసనసభ జూలై 8 వ సమావేశమవుతుందని విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తోంది.

మైసూరు ప్రతినిధివర్గంలో ముగ్గురు ఎన్నుకోబడిన సభ్యులూ, ముగ్గురు ప్రభుత్వంచే నియమింపబడినవారూ, దివానూ కలిసి మొత్తం ఏడుగురుంటారు. ఈప్రతినిధివర్గానికి దివానే నాయకత్వం వహిస్తాడు.

అధికార దత్తతకు వీలుగా భారత రాజ్యాంగ శాసనసవరణ

బిల్లు ముసాయిదాపై నాయకులతో సోమవారం వైస్రాయి చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 20: భారత రాజ్యాంగ చట్టాన్ని సంస్కరించడం కోసం బ్రిటిషు ప్రభుత్వం తయారుచేసిన సవరణ బిల్లు ముసాయిదాను రాజప్రతినిధి లార్డు మౌంట్‌బాటెన్ భారతీయ నాయకులకు బహుశా సోమవారం నాడే అందజేయవచ్చునని తెలుస్తున్నది.

సవరణ బిల్లులో చేయవలసిన మార్పులేమైనా ఉంటే సూచించవలసిందని కోరుతూ, బ్రిటిష్ ప్రభుత్వంవారు ఆ బిల్లును న్యూఢిల్లీకి పంపించారు; బిల్లును ఇప్పుడు న్యూఢిల్లీలోని ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు.

ఇంగ్లండునుంచి ఈవారాంతాన ఇద్దరు రాజ్యాంగ నిపుణులు ఢిల్లీకి వచ్చి, సవరణబిల్లు ముసాయిదాలో లోపాలు

(4-వ పేజీ చూడుడు)

బెవిన్, బిడాల్టుల సమష్టి ఆహ్వానాన్ని మొలటావ్ అంగీకరించవచ్చు

48 గంటలలో సోవియట్ సమాధానం

మాస్కో, జూన్ 20: జార్జిమార్షల్ ప్రణాళికను, పరిశీలించేందుకు వచ్చేవారం జరుగనున్న సమావేశానికి రావలసిందని, బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్, ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్టులు సంయుక్తంగా పంపిన ఆహ్వానానికి, సోవియట్ రష్యా 48 గంటలలోగా సమాధానం పంపుతుందని అనుకొంటున్నారు.

"బెవిన్ బిడాల్టుల ఆహ్వానాన్ని అంగీకరించి మొలటావ్ అగ్రరాజ్యత్రయ సమావేశంలో పాల్గొనడానికి వస్తాడని తెలుస్తోంది. మార్షల్ ప్రణాళిక పరిశీలనకై అగ్రరాజ్యత్రయ విదేశాంగమంత్రులు తమ సమావేశాన్ని లండన్‌లోనో లేక మాస్కోలోనో జరపవచ్చునని భావిస్తున్నారు. కాని యీ సమావేశం ప్యారిస్‌లోనే జరగడానికి ఎక్కువ అవకాశం కన్పిస్తోంది.

మొలటోవ్ ప్రతి ప్రణాళిక

ఐరోపా పునరుద్ధరణకై అమెరికా విదేశాంగశాఖా కార్యదర్శి జార్జిమార్షల్ సూచించిన ప్రణాళికను, ప్రత్యేకంగా సోవియట్ విదేశాంగమంత్రి మొలటోవ్ మరొక ప్రణాళికను సూచిస్తాడని తెలుస్తోంది. అమెరికాయొక్క ఆర్థిక సహాయంతో సమష్టి రాజ్యసమితి ఆర్థికసంఘంద్వారానే ఐరోపా పునరుద్ధరణ జరగవలెనని మార్షల్ తన ప్రణాళికలో సూచిస్తాడట.

ఫ్రెంచి విదేశాంగమంత్రియైన బిడాల్టుతో మార్షల్ ప్రణాళిక విషయమై ప్యారిస్‌లో తాను జరిపినచర్చల సంప్రదింపులను బెవిన్ బ్రిటిషు మంత్రివర్గానికి యివ్వాళ నివేదించాడని తెలుస్తోంది.

మార్షల్ ప్రణాళికను సోవియట్ రష్యా పూర్తిగా త్రోసివేయదు కాని ఐరోపా పునరుద్ధరణ విషయంలో పాశ్చాత్య రాజ్యాల ఆధిపత్యాన్ని నిరోధిస్తుందని బెవిన్ బిడాల్టుల ఆహ్వానాన్ని పురస్కరించుకొని మొలటోవ్ సంప్రదింపులకు వస్తాడని యిక్కడి రాజకీయవర్గాలవారు అనుకొంటున్నారు.

మాస్కోలో బ్రిటిషు రాయబారిగా ఉన్న సర్ మారిస్ పెటర్సన్, రష్యాప్రభుత్వాన్ని గురించి ప్రోత్సాహకరమైన వర్తమానాన్ని పంపారని అనుకొంటున్నారు.

కామన్సు సభలో బెవిన్ ప్రకటన

లండన్, జూన్ 20: "ఐరోపా పునరుద్ధరణ కోసం వచ్చిన మార్షల్ పథకం విషయమై అవసరమయ్యే సంభాషణ లన్నింటిలోనూ మాహుతాం ఆశలిచ్చి సేను అవలంబించను. సత్వర పరిష్కారమే నా ఆశయంగా ఉంటుంది" అని బ్రిటను విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిను గతరాత్రి కామన్సు సభలో ప్రకటించి వచ్చాడు. ...

"కార్యసాధక తంత్రం, మరతులూ మొదలైన కట్టి ఆర్భాటాలతో యూరపు పునరుద్ధరణ జాగు చేయ్యడానికి నేనెంతమాత్రమూ కక్షిదారుణ్ణిగా ఉండను" అనికూడా అతను ఉద్ఘాటించాడు.

తర్వాత ఆయనయిలా అన్నాడు.

"పరస్పర వైవిధ్యం తెచ్చిపెట్టే రాజకీయా దర్శాల సన్నింటినీ తొలగించి చూస్తే ప్రజాసామాన్యానికి కావలసినదేమిటి? స్వేచ్ఛా జీవనం, సాంఘిక న్యాయం, సుఖముయంగా తాపత్రయం లేకుండా బ్రతకగలగడానికి వ్యక్తిభద్రత, ... వారికి కావలసింది.

విదేశాంగ వ్యవహార చర్చలలో తన ఉపన్యాసాన్ని ముగిస్తూ చివరకు బెవిను ఇట్లా అన్నాడు.

"ఏ దేశంలో పుట్టినప్పటికీ తల్లి తన బిడ్డను ఒకేవిధంగా సాకుతుంది. వాళ్ళందరినీ ఎందుకు బ్రతకనివ్వకూడదు?

(4 వ పేజీ చూడుడు)

సైన్యంలో అమెరికా దుర్బలస్థితి

మియామి (ఫ్లారిడా), జూన్ 19: "రష్యా బలంతో పోలిస్తే, అమెరికా సైనికబలం ఎంతో తక్కువగా ఉన్నది." అని అమెరికా సైనికవార్తాశాఖాధిపతియైన లెఫ్టినెంట్ జనరల్ ... రిజర్వు ఆఫీసర్ల సమావేశంలో వెల్లడించాడు. జనరల్ ఐసెన్‌హోవరు తర్వాత ఈయనే అమెరికా సర్వసేనాధిపతి కానున్నాడు. "అమెరికాకు 10 సైన్యాలు వుంటే, రష్యా ఈ కదంలో 200 డివిజనులను రంగంలోకి దింపగలదు. యూరపులోని సోవియట్ సేనలు ... సప్లయి చేయగలవు." అనిఅన్నాడు.

అరబ్ రాజ్యసమితిలో పాకిస్థాన్‌కు స్థానం వుండదు

అరబ్ లీగ్ కార్యదర్శి ప్రకటన

[అమెరికన్ యునైటెడ్ ప్రెస్]

వాషింగ్టన్, జూన్ 19: పాకిస్తాన్‌ను తమ బంధుకూటమిలో చేర్చుకోవడానికి అరబ్ లీగువారు ఇష్టపడరని అరబ్ లీగు ప్రధాన కార్యదర్శి అయిన అబ్దుల్‌రహ్మాన్ అజ్జాం పాషాగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు.

"అరబ్ లీగురాజ్యాలలో ప్రజలు వ్యవహరించే భాష, వారి సంస్కృతి సంప్రదాయాలు ఒకటై ఉండడంచేతనే, ఆదేశాలు నేటి మిగా ఏర్పడగలిగినవి. అరబ్ లీగు ఐక్యత ఆయారాజ్యాలలోని ప్రజాసామాన్యమునకు గల సన్నిహిత సంబంధ బాంధవ్యాలమీద ఆధారపడి ఉన్నది. కాబట్టి పాకిస్తాన్ ముస్లింరాజ్యమా కాదా అన్న ప్రశంస ఈ సందర్భంలో అప్రస్తుతమే అవుతుంది. అరబ్బీయ ఐక్యత ఒక ఆదర్శం: ఇది కేవలం జాతి మతాలమీదనే ఆధారపడదు."

ఇండోచైనాలో ఫ్రెంచి సైనిక స్థానాలపై జాతీయవాదుల ముట్టడి

పారిస్, జూన్ 20: దక్షిణ ఇండోచైనాలో, గతరాత్రి వీట్‌నామ్ సైనికులు ఫ్రెంచి సేనలమీద రెండు గంటలసేపు దాడి సాగించారు. సైగాన్, బొలోన్ ప్రాంతంలో ఫ్రెంచి సైనికులమీద వీట్‌నామ్ గస్తీదళాలు చేబాంబులు విసిరినవి. ఈదాడిలో ఒక ఫ్రెంచివాడు గాయపడ్డాడనీ, వీట్‌నామీసే ఎక్కువగా నష్టపడ్డారని ఫ్రెంచి అధికారులంటున్నారు.

వీట్‌నాం ప్రతినిధి పట్టుబడ్డాడట

సైగాన్, జూన్ 19: సైగాన్ ప్రాంతంలో ఫ్రెంచివారిపై దాడిచేయటని వీట్‌నామీస్ సేనలకు అధికార ఉత్తరువులను తీసుకొని వెళుతున్న ఏజంటు ఫ్రెంచివారికి పట్టుబడటంవల్ల వీట్‌నామ్ ప్రయత్నానికి విఘ్నం కలిగింది.

ఇండోనీషియాలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ స్థాపన

డచ్చి ప్రతిపాదనకు డా॥ షరీర్ అంగీకారం

బటేవియా, జూన్ 20: మే 27 ప్రణాళికలో డచ్చి కమిషన్ జనరల్ ప్రతిపాదించినట్లుగా, ఇండోనీషియాలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని స్థాపించేందుకు ప్రధాని షరీర్ అంగీకరించాడని, రిపబ్లికన్ వర్గాలు ఇక్కడ ప్రకటించారు. ఇది సాధ్యమైనంత త్వరలో జరిగేందుకు షరీర్ అభిలషిస్తున్నాడు.

రిపబ్లికు, డచ్చి అధికారులమధ్య తిరిగి ప్రతిపాదనలు సాగేట్లు చూడమని గతరాత్రి డచ్చి కమిషన్, జనరల్ రేడియోలో చేసిన విజ్ఞప్తికి ఇది ఫలితం.

డా॥ షరీర్ అంగీకారం కమిషన్ జనరల్‌కు అందిందనీ, డచ్చి మంత్రివర్గానికి అది తెలియజేయబడ్డదనీ, డచ్‌వర్గాలవల్ల తెలుస్తున్నది.

బటేవియా, జూన్ 21: "నిన్న డా॥ షరీర్ డచ్చివారికి పంపిన సందేశంవల్ల ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభన తొలగించేందుకు ఒక మార్గం కనిపిస్తుంది" అని డచ్చి కమిషనర్ జనరల్ డాక్టర్ వాన్ మూక్ షరీర్‌కు ఒక ఉత్తరం వ్రాసిందని రిపబ్లికన్ వార్త ప్రకటించింది.

కార్మిక హక్కుల ప్రతిబంధక బిల్లు

వీటో ప్రయోగం

వాషింగ్టన్, జూన్ 20: రిపబ్లికన్ పార్టీవారు ప్రతిపాదించిన కార్మికబిల్లును ప్రెసిడెంట్ ట్రూమన్ ఈ రోజు 'వీటో' అధికారం ఉపయోగించి తోసివేశాడు. 'ఈ బిల్లు మన ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలహీనపరచటమే గాకుండా జాతీయైక్యతనుకూడా చాలవరకు ధ్వంసం చేస్తుంది' అని ఆయన అన్నాడు. అధ్యక్షుడి వీటోకు వ్యతిరేకంగా దాన్ని నెగ్గించాలని తిరిగి ప్రతినిధులసభలో రిపబ్లికన్లు ప్రయత్నిస్తున్నారు.

పూరీ, జూన్ 20: పూరిలో ప్రఖ్యాతిగాంచిన జగన్నాథ రథోత్సవాన్ని లక్షమంది ప్రజలు తిలకించారు. ఒరిస్సా గవర్నరు సర్ చందూలాల్ త్రివేది, ఆయన భార్య కలిసి రథం లాగడంలో జనానికి సాయపడ్డారు.

సిరియాపై ట్రాన్స్ జోర్డాను దండయాత్ర జరపబోతున్నదా?

సరిహద్దులో అబ్దుల్లారాజు సేనల విన్యాసాలు

బైరూత్, జూన్ 19: సిరియాపై ట్రాన్సుజోర్డాన్ సైన్యాలు దండయాత్ర చేయబోతున్నవనీ, ప్రజలంతా ఆందోళన పడుతున్నారనీ సిరియన్ పత్రికలు ప్రచురించినవి. ట్రాన్సు జోర్డాన్ సైనిక విన్యాసాలను సరిహద్దుకు 10 మైళ్ల లోపుగానే జరుపుకో వలసిందని అబ్దుల్లారాజును సిరియా ప్రభుత్వం కోరింది. అబ్దుల్లా ఆ కోరికను తిరస్కరించటంచేత, సిరియా ప్రభుత్వంకూడా సరిహద్దులవద్దకు సైన్యాలను పంపింది. విశాల సిరియా స్థాపనకై తన అభిప్రాయాన్ని సిరియా ప్రజలు అనుసరించేట్లు చేసేందుకు అబ్దుల్లారాజు ఈ సైనిక విన్యాసాలు జరుపుకున్నట్లు తెలుస్తున్నది. ట్రాన్సు జోర్డాన్ సిరియామీద దాడిప్రారంభిస్తే ఏమిచేయవలసిందీ అరబ్ ప్రభుత్వాలు రహస్యంగా నిర్ణయించుకుంటున్నవి.

దేశంలో కల్లోలాలు

20 వ తేదీనాడు కలకత్తాలో 11 మంది గాయపడ్డారు. అందులో ముగ్గురు మరణించారు.

లాహోరు కూరల మార్కెట్లో బాంబు పేలింది. చాలామంది గాయపడ్డట్లు తెలుస్తున్నది. మొజాంగ్ ప్రాంతంలో 12 బాంబులు దొరికినై. ఈ రోజు ఇక్కడ 25 చోట్ల ఇళ్లు తగలపెట్టబడినై. బరోడా సంస్థానంలో దాభోయ్‌లో జరిగిన కలహం మూలంగా ఒక క్షత్రవాడు చనిపోయినాడు. మరి 9 మందికి గాయాలు తగిలినై.

కథియవాడ్ సంస్థానాలు

బొంబాయి, జూన్ 20: ... సంస్థానం తప్ప మిగతా అన్ని కథియవాడ్ సంస్థానాలు ప్రజాపరిషత్తులో చేర నిర్ణయించుకున్నవని వార్తలు చేరుతున్నవి. యు. ప్రె.

ప్రాథమికోపాధ్యాయుల సమ్మె వాయిదా

గుంటూరు, జూన్ 21: ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయుల సంఘం కార్యవర్గంవారు నిన్న నిక్కడ సమావేశమై తాము చేయదలచిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ తీర్మానం చేసినట్లు సంఘం కార్యదర్శి ఎ. రామసుబ్బయ్యగారు తెలుపుతున్నారు.

సిఫారసు
కన్న కేవలం భిన్నమైనది —కేవలం విరుద్ధమైనది—
మధ్యవర్తిత్వం

నమ్మకమైన సరుకును, సర్వీసును ఇచ్చి మీ మెప్పుగడించిన వ్యాపారసంస్థపట్ల మీ ధర్మం నిర్వర్తించటానికి ఆ సంస్థను సిఫారసు మాత్రం చెయ్యండి. ఆ సంస్థతో మీ అనుభవం ఎంత సంతోషమైనదీ, ఆ సంస్థయొక్క ఋజుత్వాన్ని గురించి మీ కెంత విశ్వాసం ఉన్నదీ మీ మిత్రునికి చెప్పండి. అది చాలు. సరైన పెద్దమనిషి అసలైన పోతు.

మధ్యవర్తిత్వం (టౌటింగ్) సిఫారసు ఆకృతి ధరించే ఒక వికటరూపం. ఈ రూపంలో వెలువడే అభిప్రాయం అంతశ్శుద్ధి ఉన్నదికాదు. అది ఒకానొకని స్వలాభ నిర్మాణానికి సాయపడే ఒక మెట్టు.

వాళు నిపుణులమని అభినయిస్తూ, "ఉచితం"గా సలహాలిస్తూ, "మంచి చెడ్డలు" వివరిస్తూ, వారు మిమ్ము అనేక అంగళ్ళచుట్టూ త్రిప్పి చివరకు తమకు ఎక్కడ మిక్కిలి ఎక్కువగా చేతిలో పడుతుందో అక్కడ బేరం ఫైసలుచేస్తారు.


వ్యాపారసంస్థల పరువు, ప్రతిష్ఠలను నిరూపించేవి సిఫారసులు. ఇవే వాటి నిజమైన ఆస్తి. మీకు సంతృప్తి కలిగించిన సంస్థను మీ మిత్రులందరకూ సిఫారసుచేయటం మీ విధి.

మీరు ఫలానావారై యుండి మిమ్మును సంతృప్తిపరచియున్న సంస్థ మీ సిఫారసు పొందదగినది. పొందేటందుకు సైతంగా హక్కుకలిగినది. అట్టి సంస్థను సిఫారసు చేయటానికి వెనుదీయటం సహృదయత్వం అనిపిస్తుంది.

ఒకటి సార్థకం మరొకటి అనర్థకం
నష్టకం - నీతి - విలకడ - ప్రతిష్ఠ

సురజ్‌మల్స్
వీటన్నిటికీ, ఆపైన మీ ఆదరణకును కూడ హక్కుగల

నగలవర్తకులు



ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.
స్థాపితము: 1923. హెడ్డాఫీసు: మచిలీపట్టణము.
మద్రాసు, సికింద్రాబాదు, ఉత్తరసర్కారులలో దండిగాను ఆఫీసులు గలవు.
స్థిర డిపాజిట్లు
3 నెలలకు, అటుపైన 2¼% వంతున తీసుకొనబడును.
రు 10,000/-లు అంతకుపైన మొత్తము 3 సంవత్సరము 4 నెలల కాలపరిమితికి 3% వంతున అంగీకరింపబడును.
30—9—1947 లోపల ఈ డిపాజిట్లు నిలువ వుండవలెను.
వారణాశి కృష్ణమూర్తి,
ఎం. ఎ., బి. కాం. ఎల్. ఎల్. బి., సి. ఎ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజరు.

ఆ ఎయిర్ కండిషన్డ్ చూపు ఈ సులభమార్గంలో పొందండి

స్త్రీ శాంతంగాను, స్వస్థంగాను ఉన్నప్పుడు, ఎంతో దర్శనీయంగా కన బడడానికి తప్పకుండా అవకాశం వుంది.
పెరల్ డస్ట్ టాల్కం పౌడరువల్ల మీకు కలిగే ప్రయోజనమదే. స్నానమో జల్లో అయిన తరువాత ఈ పౌడరును తేలికగా అద్దుకొంటే, చల్లగా వుంటుంది. నూతనోత్సాహం కలుగుతుంది. సాయం కాలమంతా వేడిగాని, ఉడకగాని మీ జోలికి రాకుండా కాపాడుతుంది.

Pearl Dust
TALCUM POWDER
పచ్చని డబ్బీలోని అతి మెత్తని అందాల టాయిలెట్ పౌడర్.
పేరుపొందిన కెమిస్టు లందరివద్దను, స్టోరులలోను దొరుకుతుంది.
కెరోలిన్ - ధూమ్‌రాజ్ మహల్ - అపోలో బందర్ - బొంబే.

AJAXITE ROLLS FOR Industrial Needs

ఫ్లింట్ (ఇసుక)
గార్నెట్
ఎమెరి
సిల్ కార్బ్
అబ్రాక్ స్లైట్ పేపర్
గుడ్డ
డిస్కులు
రోల్సు
బెల్టులు
షీటులు
వగైరా, వగైరా.

మిశ్రమంమీద ప్రతి పరిశ్రమకూ నునుపుచేసే సాధనాలు కావాలి—ముఖ్యంగా తోలుపరిశ్రమకు అవసరం. తోలును, తోలుసామానులను కొయ్యడానికి, మెరుగుచెయ్యడానికి, మెరుగుపెట్టడానికి అజాక్సైట్ మెరుగు సాధనాలకు సాటి అయినవి మరి లేవు.— అజాక్సైట్ శ్రేష్ఠమయిన పూత మెరుగు సాధనాలు ఇండియాలోని అన్ని పరిశ్రమలలోను ఎన్నిక గన్నవి.

తెంపుతను పూత చుట్టలలో నిల్వ చేయబడినవి. కోరినప్పుడు ఏ కొలతైనా తెగ కొట్టబడును.

అజాక్స్
ప్రాడక్ట్స్ లిమిటెడ్.
106, ఆర్మీనియన్ స్ట్రీట్
మద్రాసు.

మేనేజింగు ఏజంటు:
మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
మార్షల్ సన్స్ అండ్ కో. (ఇండియా) లిమిటెడ్.
పోస్టుబాక్సు నెం. 141 : : మద్రాసు.
AS-K 11

CIBOL సైబాల్

పులిపిరులు, అనుమపుండ్లు, గజ్జికురుపులు, సెగ్గడ్డలు, కాలినపుండ్లు, కానుర మొదలైనవానికి అమోఘమైన ఔషధం.
ఎల్లెచోట్ల లభిస్తుంది

ఉత్పత్తిదారులు
THE SOUTH INDIAN MFG CO., MADURA.
[illegible]

ఏ. వి. ఎస్. వారి "లుకోరియా క్యూర్"

స్త్రీల సమస్త గర్భాశయ వ్యాధులకు దివ్యౌషధము.
90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0 - ప్యాకింగ్ పోస్టేజి అదనం.
ఆయుర్వేద వైద్య నిలయం,
రామా నాయుడుపేట, మచిలీపట్నం.
[illegible] — రాజమండ్రి.
[illegible] — మచిలీపట్నం.
[illegible] — బెజవాడ.

కథానిక:

కథానాయకి

శ్రీ ఊరంకి వెంకట్రావు

ఆనందరావు నవలా రచయితగానూ, కథకుడుగానూ, చాలా త్వరలోనే పేరును పొందాడు. అతను తనకు వచ్చిన పేరును మాని గర్వించక పోయినా, నిజంగా అతను గర్వించ తగ్గ పేరు వచ్చింది. ఆనందరావు వచనలు పేళ్లమీద లెక్కపెట్ట వలసిన సమయం ఎప్పుడో దాటిపోయింది. ఆనందరావు తన రచనల్లో వచ్చిన వ్యక్తుల్ని ఘట్టాల్ని బాగా ఆలోచిస్తేనే గాని నుస్తకం తెమ్ములేనంత స్థితిలోకి వచ్చాడు. ఆనంద్‌కి పద్యాలు వ్రాయడమంటే చిరాకు. అతనికి కథలమీద, నవలల మీద ఉన్న ప్రీతి పద్యాలమీద లేదు. నవలల వ్రాయడం మాత్రం అతను యువకుడుగా వుండగానే-అంటే, అతనికి పెళ్లి యి కొద్ది కాలానికే ప్రారంభించాడు.

రచయితగా ఆనంద్ స్వతంత్రభావాలు కల వ్యక్తి. రచయితల బాధ్యతలగురించి అతనికి కొన్ని ప్రత్యేక భావాలున్నాయి. ఆ భావాలకే అతడు ఎప్పుడూ అమలులో పెట్టేవాడు. రచయితలంటే ఒకవిధమైన సృష్టికర్త అని అతని అభిప్రాయం. అందుచేత అతను రచనలను రచించేటప్పుడు భార్యను గానీ, స్నేహితులను గానీ ఎన్నడూ సంప్రదించేవాడు గాదు. ఆనంద్ భార్య సుశీలకి భర్తరచనల్లో జోక్యం కల్పించుకుందామనే ఆలోచనా వుండేదిగాదు. కాని, ఆమె మాత్రం అతని రచనల్ని విడవకుండా చదివేది. ఒక్కొక్కప్పుడు దాని రచనలు ప్రజాబాహుళ్యానికందకముందే వాటి నామె చదివేది.

ఆనందరావు తన కథల్లోకల్లా ఉత్తమమైన వాటి నెంచి ఒక పుస్తకంగా అచ్చువేయించాడు. ఆ కథలన్నిటిలోను పురుష పాత్రకన్న స్త్రీ పాత్రే ముఖ్యస్థానాన్ని ఆక్రమించుకుంది. సుశీల ఆ కథలన్నిటినీ ఉత్సాహంతో చదివింది.

సుశీల ఒకనాడు భర్తని— "బహుభార్యాత్వం ఇంకా ఆచరణలో వుందా" అని అడిగింది. సుశీల స్వతహాగా అటువంటి ప్రశ్న వేసే మనిషి కాదు. అందువల్ల ఆనంద్‌కి ఆశ్చర్యం వేసింది. అతను వెంటనే ఇలా అన్నాడు. "మానసిక తత్వవేత్తల దృష్టిలో పురుషుడు తప్పని సరిగా బహుభార్యాలోలుడు. కాని నేటి నవీన ప్రపంచంలో, అందులోనూ మన సంఘంలో ఇటువంటి భావాలకు తావులేదు."

సుశీల వొదిలిపెట్టలేదు. "ఎందుకు తావులేదు? మనదేశంలో ఇంకా బహుభార్యాత్వం అనుసరణీయంగానే వుంది" అన్నదామె.

"న్యాయశాస్త్రం దీన్ని బహిష్కరించక పోయినా ఇప్పుడిది మన సంఘంలో అములులో లేదు" అన్నాడతను.

"అయితే చాలామంది దీన్ని ఆచరణలో పెట్టకపోయినా, ఆ భావాలు మాత్రం ఇంకా నశించలేదు" అన్నదామె.

సుశీల అడ్డు సవాళ్ళు, ప్రశ్నలు, తన గ్రంథం చదివినమీదట రేగిన అభిప్రాయాలుగా ఆనంద్ గుర్తించకపోలేదు. అతను ఆ విషయాన్ని గుర్తించినతర్వాత ఆకె ఆమెకు ఎదురు జవాబు చెప్పడం మానివేశాడు. ఆనంద్ తనభార్యని ఆమె మనోగతాభిప్రాయమేమిటో గ్రహించి, గ్రహించి, అడగటానికి, సాధారణవ్యక్తి కాదు. రచయితగా ఆనంద్ స్వతంత్రాభిప్రాయాలు గల వ్యక్తి అవటంచేత తన భార్య అభిప్రాయాలు, ఉద్దేశాలు ఎప్పుడూ కని పెట్టాడు.

ఆనంద్ కి పుట్టినరోజు పండగకన్నా, సంవత్సరాది అన్నా చాలా ఇష్టం. పుట్టినరోజు, ఉగాది అతని కళ్ళకెదో వింత శోభలలో కనపడేవి. పాతసంవత్సరం వెళ్ళిపోతూ కొత్తసంవత్సరం వస్తూంటే అతనేమిటో తను మారిపోతున్నట్టుగా భావించేవాడు. అతను రాబోయే కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఒక నవల వ్రాయడానికో, ఒక కథ వ్రాయడానికో, లేకపోతే ఎవరైనా స్నేహం చేయదగ్గ వ్యక్తిని పరిచయం చేసుకుందుకో సన్నాహాలన్నీ సిద్ధంచేసుకుని కూర్చునే వాడు.

ఒకసారి ఒక సంవత్సరం వెళ్లిపోయి, కొత్త సంవత్సరం వచ్చే సమయం దగ్గరకొచ్చింది. ఆసారి ఆనందరావు ఇంట్లో ఒంటరిగానే ఉన్నాడు. భార్య తండ్రికి జబ్బుగా వుందంటే చూడ్డానికి పుట్టింటికి వెళ్లింది. ఆనంద్ తిన్నగా వుంటే వెళ్లి ఆ నారింటి దగ్గర ఇద్దరు వాలచ్చును. ...దూరంలేదు, అత్తవారి వూరికీ, ఆనంద్ ఉన్న వూరికీను. అయినా అతను ఎందువల్లో ఒంటరిగా ఉండిపోయాడు. ఆ రాత్రి పాత, క్రొత్త సంవత్సరాల సంధి సమయంలో అతను ఒంటరిగా పడుకున్నాడు. ఆనంద్ పడుకున్నాడన్న మాటే గాని ఎంతసేపటికీ నిద్ర రావడం లేదు. అతను వెళ్లిపోయే సంవత్సరం గురించి సింహావలోకనం చేస్తూ, రాబోయే సంవత్సరం గురించి తల్పోసుకుంటున్నాడు. నిజంగా మున్నటి కొత్తక్రమం గురించి తెలపోయడానికి అదే అదను. ఏమైనా క్రొత్త నవల వ్రాయడానికి అతనికేమీ ఆలోచన తట్టటం లేదు. అతడు కథైతే చాలా తేలికగా వ్రాసేస్తాడు. అయితే అందులో క్రొత్తదనమేముంది?

ఆనంద్ ఆలోచించాడు. కొత్తదనం పుట్టిపడే పని తను ఏమీ చెయ్యలేడా?

అకస్మాత్తుగా అతని స్మృతిపథంలో ఒక విషయం తట్టింది. ఈ సంవత్సరానికి ఏమీ చెయ్యకుండా వుండవలెనే ఒక కొత్త దనమనుకున్నాడు. మనం శ్రమపడి నేర్చినా తప్పకుండా జరుగుతుంది: మన కష్టానికి తగిన ప్రతిఫలాన్ని పొందగలుగుతాము. అందులో క్రొత్త ఏముంది? ఏమీ శ్రమపడకుండా, ఆలోచించకుండా తానే మైనా అదృష్టాన్ని నూరకొనగలిగితే గాని అదే క్రొత్త. ఈసారి ఆనంద్ తన అదృష్టాన్ని పరీక్షించదలచుకొన్నాడు. ప్రొద్దుటే లేవగానే కాలనడుస్తూ ఒకసారి తిరిగి రావాలనుకొన్నాడు. కొత్త సంవత్సరంనాటి ఉదయాన్నే తను ఎవరిని కలుసుకోగలడో, లేక తనకి అదృష్ట దేవత దేన్ని అందిస్తుందో పరీక్ష చేయదల్చుకొన్నాడు. ఇదే అతని మన్నటి కొత్త క్రమం.

చీకటి కొద్దికొద్దిగా విడిపోయి వెలుగు వస్తోంది. ఆనంద్ కాలనడుస్తూ దగ్గరికి వెళ్లేటప్పటికి అంతా నిర్మానుష్యంగా వుంది. ఆ వేళ అతను సాధారణంగా పెళ్ళవారు వున్నట్టుగా, చేసేవాళ్లకంటేనూ వెంట లేరేమో. ఆ పరిసర ప్రాంతాలన్నీ గాఢంగా మంచుతో కప్పబడి వున్నాయి. కాని ఆనంద్ మాత్రం ఉత్సాహంగా ముందుకు నడుస్తున్నాడు. అతను అప్పుడప్పుడు మాత్రం వెనక్కి తిరిగి తన వెనక మంచుని చూస్తూ వుండేవాడు. ఆ పొగమంచులోనే ఆనంద్ కొంతసేపటికి ఒక స్త్రీ వ్యక్తిని చూశాడు. ఆవ్యక్తి ఆనంద్ వైపుకే మెల్లిగా నడిచివస్తోంది. అతనారోజు ఆ స్త్రీవ్యక్తి తన ప్రకాశంతో లోకాన్ని సమ్మోహింపజేయడానికి యీ భూమిమీదకి దిగిన ఏ దేవతాస్త్రీనో అనుకున్నాడు. ఆనంద్, ఆమెను ఎప్పుడో, ఎక్కడో చూచినట్లు, బాగా పరిచయమున్నట్లు బాధపడుతున్నాడేగాని, ఆమె ఎవరో, ఎక్కడ చూశాడో ఇంకా స్పష్టంగా అతను పోల్చుకోలేక పోతున్నాడు.

ఆమె ఎంత అందంగావుందో అంత హృదయమోహనంగా నిల్చొని కనబడుతోంది. ఆనంద్ ఆమెతో ఎలా మాట్లాడాలో తెలియక బాధపడుతున్నాడు. కాని, ఆమె అతని దగ్గరకు వచ్చి—"మీరు నన్నింకా గుర్తించనట్లుంది" అన్నది.

"నాకింకా సరిగా జ్ఞాపకం రావటం లేదు" అన్నాడతను.

"కాని నేను మిమ్మల్ని చూడగానే గుర్తుపట్టాను" అంది. ఆనంద్ కింకా అర్థం కాలేదు. ఆమె ముస్కటగా నవ్వుతూ "నేను మీ కథానాయికను, ఇప్పుడైనా అర్థమైందా" అంది. ఆనంద్ ఇంకా మైకంలోనే వున్నాడు. అతని స్మృతి పథంలో ఇంకా మబ్బు విడిపోవడంలేదు. కాని పైకి మాత్రం "ప్పటో, 'ఆ అలాగా'" అన్నాడు. సహజంగా ఆనంద్ చాలా చురుకైనవాడు. అతను తన ఎదుటనున్న స్త్రీవ్యక్తి తనని పొగిడేవాళ్ళల్లో ఒకరై వుంటుందని అనుకొన్నాడు. కాకపోతే తన కథల్ని శ్రద్ధతో చదివేవాళ్ళలో నైనా ఒకరై వుండాలని అతని అపోహ. అతని కథలంటే మెచ్చుకునేవాళ్ళని ఆనంద్ అతి ఉత్సాహంతోనూ, శ్రద్ధతోను చూసేవాడు. ఆమె అతనితో కలిసి తిరుగుతానని తనంతటనే అనేటప్పటికి ఆనంద్ వెంటనే "సరే"నన్నాడు. ఆనంద్ నిజంగా కొత్త సంవత్సరాది బాగా ప్రారంభమైందని ఆనందించాడు.

వాళ్లిద్దరూ ఒకరి ప్రక్కగా ఒకరు నడిచారు. వారి నావరించిన పొగమంచు ఇంకా దట్టంగానే వుంది. ఆనంద్ విషయంలో మాత్రం అతని చుట్టూ వున్న మంచు జలక్రీడ మానేసి అదృష్టం నవ్వినప్పుడేర్పడిన మైకపు వాతావరణంగా వుంది. ఆనంద్ మాత్రం ఆమెతో ఏమి మాట్లాడుతున్నాడో దాని మీద మనస్సు శ్రద్ధలేకున్నా, ఆ అమోఘమైన స్త్రీతో తనకి కలిగిన పరిచయ భాగ్యాన్ని తలుచుకుని మురిసిపోతున్నాడు.

ఆనంద్ మెల్లిగా దారిలో ఒక్కసారి ఆమె తన కథానాయికనని చెప్పింది. తను వ్రాసిన కథలూ నవలలూ అనేకం వున్నాయి. అందులో యీమె దేనికి కథానాయకి? ఈ ప్రశ్న అతడు ఆమెని వేశాడు. ఆమెనవ్వింది. "నేను మీ కథలకు ఎందుకు నాయకురాల్నిగా ఉండాలి? ఇంతేనా మీరు అర్థం చేసుకొన్నది?" అంది.

ఆనంద్ కొంచెం కోపంగానే "కాని మరి నీవేగా అలా అన్నది" అన్నాడు.

ఆమె నవ్వుతూనే అంది "మీ కథలూ, నవలా రచయితలూ, కాని మీ రేవైనా అర్థం చేసుకోవాలంటే చాలాకాలం పడుతుంది కాబోలు. నేను మీకథానాయకిని అంటే మీ కథలూ, నవలలో ఉండే దాన్ని కాదు. నేను మీ జీవిత కథానాయకిని. మీరు ఏ ఆదర్శం కోసం వెదుకుతున్నారో, అట్టి ఆదర్శనాయకిని" అంది ఆమె.

ఆనంద్ మరి ముందుకు అడుగు వెయ్యలేదు. ఆగిపోయి ఆ అందాల రాశియైన తన స్నేహితురాలివైపు కొన్నిపు తీక్షణంగా చూశాడు. "నా జీవిత కథానాయకివా? అంటే సుశీల, అంతేనా" అన్నాడు.

ఆ మెముఖంలో ఆశ్చర్యపోయింది. స్పష్టముగా ఇలాఅంది. "కాదు సుశీల నీభార్య మాత్రమే. ఆమె ఎప్పుడూ మీ జీవిత కథానాయకిగా ప్రవర్తించలేదు. మీరైనా ఆమెను మీ ఆదర్శనాయకిగా తలపోయలేదు."

ఆనంద్ గుడువప్పజెప్పి చూస్తున్నాడు ఆమె ఇంకా ఇలా అంది "పురుషులు ప్రకృతిశక్తి స్వరూపులు. ఇప్పటివరకు మీరు నన్ను అర్థం చేసుకొన్నట్టు కనపడరు. సుశీల మీదగ్గరకు భార్యగా మాత్రమే వచ్చింది. అయితే ఆమె మీ ఆదర్శనాయకిగా వుండలేక పోయింది. మీకు తగిన ఆదర్శనాయకి మీ జీవితంలో లభ్యం కాలేదు. అందుకనే మీరు మీ ఆదర్శనాయకిని వెదుక్కుంటూ బయలుదేరారు నిజంగా ఆ ఆశ్వేషణే మీరు కథలూ, నవలలూ రాయటానికి మీకు కల్గిన ఆవేశం."

ఆనంద్ స్తబ్ధుడైనాడు. అతను ఆశ్చర్యంలో మునిగితేలుతున్నాడు. మరుసటి క్షణంలో అతను మొగమెత్తి చూశాడు, ఆ స్త్రీవ్యక్తి అక్కడలేదు. పొగమంచు పూర్తిగా విడిపోయింది. ఉదయాగుణ సూర్యుడు ఒక విధమైన అందాన్ని నలుదిశలా ప్రసరిస్తున్నాడు.

ఆనంద్ నిద్రలేచి చూడగానే చిరునవ్వుతో సూర్యుడు తనగదిలోనికి తొంగిచూస్తున్నట్లుకుపించింది.

"క్షమించండి!"

సౌందర్యానికి విలాసవస్తువుల కన్న మృదుచర్మమే ప్రధానం. ఇది అంతఃపరిశుభ్రత మూలంగానే చేకూరుతుంది. దీనికి ముఖ్యసాధనం ఆండ్రూస్. ఇది ఎలా అంతః పరిశుభ్రత చేకూర్చుతుందో చదవండి:

ఆదర్శ విరేచన సాధనం

"అంతః పరిశుభ్రతే" శరీరారోగ్యానికి ప్రధానం!
మొదట .... ఆండ్రూస్ నోటిని, శుభ్రపరుస్తుంది.
తరవాత .... జీర్ణకోశంలోకి వెళ్ళి, ఆమ్లాన్ని పోగొట్టును.
పిదప .... యకృత్తును నడిపేసి, పైత్యాన్ని పోగొట్టును.
తుదకు....ప్రేగులను శుభ్రపరిచి, విషపదార్థాలను పారదోలి, మలబద్ధాన్ని పోగొట్టి, రక్తపువేడి తగ్గించి శుద్ధిజేస్తుంది.

టిన్నులు, పొట్లాలుగా ఎల్లెచోట్ల లభిస్తుంది.
ANDREWS
చలవచేసి - ఉల్లాసం - చురుకుతనం కలిగిస్తుంది
105A

THE CANARA INDUSTRIAL & BANKING SYNDICATE LTD.
కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్, లి॥
స్థాపితము: 1925.
మదరాసు ఆఫీసు: సెకండ్ లైన్ బీచ్, మదరాసు
మా సేవింగ్సు బ్యాంక్ సర్వీసు.
(3)
చెక్కుల ద్వారా మీరు డబ్బు తీసుకోవచ్చును. అంచువల్ల, (1) మీ డబ్బుకు ఎక్కువ జాగ్రత్త తీసుకోవటానికి, (2) సరియైన లెక్కలు ఉంచటానికి, (3) మీరు చెల్లించిన మొత్తములకు సరియైన రశీదులుంచుకోటానికి, (4) క్రమపద్ధతిని మిగుల్చటానికి వీలవుతుంది.
ఆస్తులు రు 4,25,00,000 మించినవి.
టి. ఏ. పాయ్, బి. కాం. (బొంబాయి) ఎ. ఐ. ఐ. బి., యఫ్. ఆర్. ఇ. యస్. (లండన్) జనరల్ మేనేజరు.

ఇంటి ఇల్లాలుగా ఉండడం తమాషా కాదు

నాకర్లు, జీతాలు ముందు కన్న రెండు రెట్లు పెరిగినవి-కూరగాయల ధరలు మామూలు కన్నా మూడు నాలుగు రెట్లు ఎక్కువయినవి—పండ్లు దొరకటం లేదనే చెప్పవచ్చు—చాకలి సరిగా రాడు—వంటవాండ్ల ఖర్చు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నది—అందువల్ల, ఇల్లాలి జీవితం లెక్కలేనన్ని చిక్కులతో నిండి ఉంది. ఇన్ని యాతనలనూ ఆమె ఉత్సాహంతో ఎదుర్కోవలసి వస్తే, ఇందువల్లగాను ఆమెకు అప్పుడప్పుడు ఒకకప్పు మంచి టీ కావాలి. ఆమె అలిసిపోయిన నరాలకు శాంతి కలిగించటానికి, అలసిపోయిన ఆమె మనస్సుకు ఉల్లాసం ఇవ్వటానికి, గృహసమస్యలను తొలగించటానికి కావలసిన బలం ఇవ్వటానికి దీని వంటిది మరొకటి లేదు.

మంచి టీ తయారుచేసే విధం.
1 మీరు టీని కెటిలులో కాచవద్దు. కాచటానికి టీపాత్రను ఉపయోగించండి.
2 మీరు వాడి టీ కాచేటప్పుడు టీ పాత్ర వెచ్చగాను, పొడిగాను ఉండాలి.
3. ఒక్కొక్క కప్పు టీకి ఒక్కొక్క టీస్పూను క్రొత్త ఎండు టీ ఆకును వేయండి. పాత్రకుగాను ఒకస్పూను అధికంగా వేయండి.
4. ఎప్పుడూ అప్పుడు కాగుతూ ఉన్న నీటిని ఉపయోగించండి. కొంతసేపటికి ముందు కాచిన నీటినిగాని, తక్కువగా కాగిన నీటినిగాని, మరీ యెక్కువగా కాగిన నీటినిగాని ఉపయోగించరాదు. నీరు తెరితే కాగినట్టు, తెర్లక ముందు పనికిరాదు.
5. టీ ఆకు వేడినీటిలో ఊరవలసిన కాలం అయిదు నిమిషాలకు తక్కువగా ఉండరాదు.
6. టీ పాత్రలో ఉండగానే పంచదార, పాలు కలపవద్దు. కప్పులలో పోసిన తరువాతనే పాలు, పంచదార చేర్చండి.

టీ
[illegible]
ఇండియన్ టీ మార్కెట్టు ఎక్స్‌పాన్‌షన్ బోర్డువారి ప్రకటన
IK 278 TC

లిప్టన్స్
LIPTON'S TEA GIRL
అంటే అర్థం యిదే మంచి టీ

సౌమ్ము ఎక్కువ కప్పులు మీరు పొందగలరు

చౌక ధరలలోనున్ననూ విలువైన వాటితో సమాన మైన గుణమునూ, సువాసననూ, రుచినీ ఇచ్చే ఇస్ప హానీ రేయూరు పొడుము రెట్టోరాంట్లరూ, టీ మహాలక్ష్మా, పెద్దబుటుంబాలకూ ముఖ్యంగా మంచిది.

దేనిని? - ఇస్పహానీ తేనీరును!

గోల్డు డస్టు స్టార్ డస్టు
ఇవి ఉత్కృష్టంగా మిశ్రమమైనాయి

ADARTS IS 298 Telugu

దరలు తగ్గించబడినవి.—గత రెండేండ్లలో మూలికపదార్థముల విపరీత ఖరీదుల మూలముగా అన్ని ముఖ్యౌషధములకు సాధారణౌషధములకు పెంచబడిన ధరలు యీ మధ్యనే చాలవరకు తగ్గించబడినవి. శారిబాది సరసకుమాత్రము తగ్గించ బడలేదు. కనుక మా అభిమానులు, ప్రాత ఖాతాదారులు, స్టాకిస్టులు, ఇదివరకు వలెనే విరివిగా తమకు కావలసిన వస్తువులు తెప్పించుకొన గోరుచున్నాము. కేట లాగుకొరకు మా బ్రాంచీలకైనా, సోల్ ఏజంట్లకయినా వ్రాయండి—

సాధనఔషధాలయ.

ఉత్తమ

రక్తశుద్ధికరమైనది దిగో!

శారిబాది సరస

సిఫిలిస్ (సెగ), గనోరియా, తెల్ల కుసుమ, [illegible] రోగము, తామర, గజ్జి, చిడుము, [illegible] మొదలైనవాటి [illegible] శారిబాదిసరస [illegible]

మాణిక్య రస

[illegible] మాణిక్య రసమును శారిబాదిసరసతో [illegible]

సాధనఔషధాలయము ఢాకా

బ్రాంచీలు : ఏజన్సీలు — ఇండియాలోను, విదేశాలలోను అంతటా గలవు.
బ్రాంచీలు : 17-ఏ, బ్రాడ్వే, మద్రాసు.
115, పంతొకేట, మైసూరు,
[illegible], బెంగుళూరు,
దక్షిణాది సంస్థానములకు, మద్రాసు రాష్ట్రమునకు సోల్ ఏజంట్లు :
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు,
తెనాలి (గుంటూరు జిల్లా.)

మన రాజకీయ ధురంధరతకు సవాల్!

సర్ హోమీ మోడీ

[మౌంటుబాటన్ ప్రణాళికను స్వీకరించుటతో ఏక భారత రాజ్యాంగంపోయి, అనేక స్వతంత్రరాజ్యాంగాల స్థాపన కాస్కా రం కల్గింది. పరిస్థితు లిల్లా విచారకరంగా పరిణమించిన మాట నిజమైనా బుద్ధిసూక్ష్మతతో ఈ పరిస్థితులను పరిష్కరించుకో బూను కొంటే భవిష్యత్తు ఆశాజనకంగా ఉండేందు కాస్పదం లేకపోలేదని సర్ హోమీమోడీ భావన.]

బ్రిటిష్ ఇండియా చరిత్రలో మౌంటు బాటను ప్రణాళిక భరతవాక్య [illegible] ప్రాయంగావచ్చింది. మన మన రాజకీయాభిమానాలను పురస్కరించుకొని మన మనేక మనకోవచ్చును- [illegible] విజయం సిద్ధించిందని, కాంగ్రెస్ [illegible] కల్యం విఫలమైపోయిందని, లోకీల [illegible] కోటలకు మనము లొంగిపో[illegible] విధాలుగా అనుకోవచ్చును. కాని అయి పోయిన విషయాన్ని ఖండించినందువల్ల గాని మళ్లీ చెరిపేసుకొ[illegible] ప్రయత్నించినందువల్ల గాని ఏ సమం తైనా ప్రయోజనం ఉండదు. ఒక్క విషయం మాత్రం ప్రస్ఫుటంగా [illegible] మరక తప్పదు. నూరు సంవత్సరాలుగా బ్రిటిషు పాలనలో [illegible] ఐక్యభారతరూపం కేటితో మాయమయిపోయింది. కాలిక్రింద భూమి కంపం మొదలెట్టే ఎక్కడికీ ఎళ్లా పారిపోలేమో అల్లానే ఈ సత్యంనుంచి కూడా దూరస్థులమై పారిపోలేము.

ఇక యథార్థ రాజకీయజ్ఞులైనవారు తమను తాము ప్రశ్నించుకోవలసింది- ఇల్లా తప్పనిసరైన ఈ విభజన, పరస్పర ఘాతుకాలను విద్వేషాలను పెంచుతుందా, లేక, తాత్కాలికమిచ్చి, సహకార సుహృద్భావాలను పెంపొందిస్తుందా- అని. రెండు రాజ్యాంగాలకూ సరిహద్దులు నిర్ణయించు [illegible]

[illegible]

... ప్రజలంతో ప్రతిసామాజిక రాజ్యాంగ సేవలో నడుం బిగించి తమ యావచ్ఛక్తినీ ఉపయోగించేట్లయితే, మన సౌభాగ్యం మహం నిర్మించుకొంటూ, ముందుకు సాగి పోయేందుకు ఇప్పటికి అవకాశముంది.

(కాపీరైటు)

'పాకిస్థానే' తుదిమాటకాదు

అట్లీ మౌంటుబాటనులు భారతదేశాని కిచ్చిన నూతన ప్రణాళిక, బ్రిటిషు మంత్రివర్గంవారి 1946 మే 16 నాటి ప్రణాళిక స్థానమాక్రమించుకొంది. ఆ ప్రణాళికలో అఖండ భారతదేశానికి ఆస్కారమివ్వబడి ఎంత బలహీనమైనదైన పరిమిత వ్యాపారాలు కల్గినా, ఒక కేంద్ర ప్రభుత్వము ఉంటూ, హిందూ, ముస్లిం, సంస్థాన ప్రదేశాలకు, స్వయం పరిపాలన, నిర్ణయాధికారం అధికంగా ఉండేట్లు, అవకాశమియ్యబడింది. ఆ ప్రణాళికను కాంగ్రెసువారు, ముస్లింలీగూ కూడా ఒప్పుకొన్నాయి.

అయినప్పటికీ, అతర్వాత తర్వాత అనధి కారరీత్యా ప్రణాళికలో [illegible] నికి చేసిన బహిరంగ ప్రకటనల [illegible]గా, ప్రణాళికను తోసేసి, జాతీయ రాజ్యాంగ [illegible]

ఈ పాకిస్థాన్‌లో చేరకపోవచ్చును. వాయవ్య పాకిస్థాన్ ఖండంలో ఉన్న 28,000,000 ముస్లిం లకు, ఆగ్నేయ పాకిస్థాన్ ఖండంలో ఉన్న 36,000,000 ముస్లింలకుమధ్య 700 మైళ్ల హిందూస్థాన్ రాష్ట్రముంటుంది. ఈ రెండు దూరభాగాలను కలిపేందుకు [illegible] కావాలని [illegible] అడిగా వింటారు. కాని అట్లీ మౌంటుబాటన్ ప్రణాళికలో ఇట్లాంటి విషయమేదీ ప్రస్తావించబడలేదు.

ఈ పరిశోధ్య ప్రణాళిక ప్రకారం, పాకిస్థాన్ రెండు ఖండాలలోనూ, 69,000,000 జనాభా ఉంటారు. ఏక హిందూస్థాన్‌లో 200,000,00 జనాభా ఉంటారు. సంస్థానాలలో 80,000,000 మందికూడా ఇందులోనే కలవచ్చు.

భారతదేశ ముఖ్యపరిశ్రమలూ, అధిక [illegible]

[illegible]

7 వ పేజీ చూడుడు

విల్సు
సిజర్సు
ఎంతో హాయిగా వుండే
సిగరెట్లు

10 సిగరెట్ల పెట్టెలు 4 అణాలు. అమలులో వున్న పోట అమ్మకం ట్యాక్సు అదనము.

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON

S/165

గ్రంథములు

భరతనాట్యం, మణిపుర నృత్యం, కథక్ నృత్తం, సినిమా డ్యాన్సు ప్రతి వారు తమంతట తామే తమ ఇంట నేర్వగల పుస్తకాలు-గంధర్వమహల్, విజయనగరం

అమ్మకము

చెవ్రలెట్ 3టన్నుల లారీలు 1944 మాడల్ టాప్‌యాసిన బాడీతో మద్రాసులో అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. వివరములకు: అలీ మహమ్మద్ దావూద్, 2, అండర్సన్ వీధి, జి. టి. మద్రాసు.

ఆర్యవైశ్య సేవాసంఘం
జగ్గయ్యపేట

ఈ సంఘము, జగ్గయ్యపేట హైస్కూలులో చదువు, అర్హతగల, బీద, ఆర్యవైశ్య విద్యార్థులకు (8) ఆరుగురికి, భోజనఖర్చు, జీతము, వసతి, భరించును. జూలై 8-వ తేదిలోగా కార్యదర్శికి దరఖాస్తులు వివరములతో పంపవలెనని కోరడమైనది.

కార్యదర్శి.

నారకురుపుమందు
10 బిళ్లలుగల పెట్టె అ॥ 8
గోసాయి గజ్జితైలం
చిన్న సీసా అ॥ 6. పెద్దసీసా అ॥ 10.
ప్రతి గ్రామమందు ఏజెంట్లు కావలయును
శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదనిలయం, అటూరు, (బళ్లారి)

త్వరగానివారించు కుష్ఠు ★ బొల్లి లకు

గ్యారంటీ చికిత్స

వాడబడుచున్నవి మా ఔషధరాజములే!

స్వరూపములో సంపూర్ణమైన మార్పు

అమలాపురం తాలూకా, తూ॥ గో॥ జిల్లా — [illegible], 23 మే, 1944.

అయ్యా,
మీ చికిత్సా విధానం ఫలితంగా నా స్వరూపంలో సంపూర్ణమైన మార్పు వచ్చిందని తెలియపరచడానికి గర్విస్తున్నాను. మీ అత్యద్భుత కుష్ఠురోగనివారిణి నా వ్యాధిని పూర్తిగా కుదిర్చి, నా కుటుంబానికి తిరిగి శాశ్వతానందము నొనగూర్చినది. అందుకు నే నెల్లప్పుడు మీకు కృతజ్ఞుడనై వుంటాను. కుష్ఠువ్యాధి నిర్మూలనకు మీ ఔషధాలు అమోఘమైనవని నిరూపించడానికి నేనే నిదర్శనం. ఈ విషయంలో ఎవరికైన అనుమానం కలిగితే వారు నాకు వ్రాసి విజ్ఞప్తి తెలుసుకోవచ్చును.


ఇట్లు,
(సం.) కె. భాస్కరరావు.

క్రొత్తగా అచ్చువేయబడిన మా పెద్ద తెలుగు కేటలాగు,
10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు,
ఉచితము!

బ్రాంచ్ ఆఫీసులు : బెజవాడ గాంధీనగర్. * సికింద్రాబాద్ 3560, కింగ్స్‌వే. * నెల్లూరు పంతులపేట

రెడ్డి & కో., (రిజిస్టర్డ్)
H. O.
గోపాలపురము, తణుకు, తూ. గోదావరి

బ్రాంచ్ ఆఫీసులు : వాల్తేరు R. S. పోస్టు * కటక్ [illegible] బజార్. * [illegible] U.P.



ఆంధ్రపత్రిక

ఒరు లేయని యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు; దా
నొరులకు నవి సేయకునికి, పరాయణము పరమధర్మపథములకెల్లన్ (మహాభారతము.)

1947-వ సం॥ జూన్ నెల 22-వ తేది ఆదివారము

దేశ విభజన ప్రారంభం

ఐక్యబెంగాల్ ఇప్పటి రాజ్యాంగ పరిషత్తులో గాక కొత్తగా ఏర్పడే రాజ్యాంగ పరిషత్తులో చేరాలని రాష్ట్రశాసనసభ సెక్షన్ల జాయింటు సమావేశం చేసిన తీర్మానం భారతీయులు యావన్మందికీ ఆశాభంగాన్నే కలిగించినా, ఎవ్వరికీ ఆశ్చర్యకరంగా మాత్రం ఉండదు. ఈ నిర్ణయంవల్ల రాష్ట్రవిభజన అనివార్యమైంది.

జాయింటు సమావేశములో ఈ నిర్ణయం జరిగిన వెంటనే ముస్లిమేతరులు అధికసంఖ్యాకులుగా ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రతినిధులు సమావేశమై రాష్ట్రవిభజన జరిగి తీరవలసిందే అనీ, ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్న తూర్పుబెంగాల్ ప్రతినిధులు రాష్ట్రవిభజన జరగరాదనీ తీర్మానించారు.

జూన్ 3 వ తేదీ ప్రకటన ప్రకారం ఏ ఒక సెక్షను రాష్ట్రవిభజన జరగాలని తీర్మానించినా, ఆ విధంగా జరిగితీరాలి. మే 16 వ తేదీ పథకంలో బెంగాల్, అస్సాం రాష్ట్రాలను ఒక వర్గంగా ఏర్పాటుచేసినప్పుడు, కాంగ్రెసువారు అస్సాంరాష్ట్రానికి ఇలాంటి హక్కు ఉండాలనే కోరారు. ముస్లింలీగు అధ్యక్షులు జిన్నాగారు, బ్రిటిషు ప్రభుత్వమూ అలాంటి హక్కును ఇవ్వడానికి నిరాకరించెను. తత్ఫలితమే ఈ రాష్ట్ర విభజన, దేశవిభజన.

విభజన కార్యక్రమము వంగరాష్ట్రంతో ప్రారంభమైంది. ఇది దేశవిభజనతో పూర్తి అవుతుంది. వంగరాష్ట్ర శాసనసభ సెక్షనుల జాయింటు సమావేశ నిర్ణయము మరోవిధంగా ఉంటే దేశ భవిష్యత్తే మారిపోవడానికి అవకాశం ఉండేది. కనుకనే బెంగాల్ అసెంబ్లీ స్పీకరు నురుల్ అమీన్‌గారు సభ్యులు చేయనున్న నిర్ణయం చాలా చరిత్రాత్మకమైనదనీ, ఈ నిర్ణయం చరిత్రలో ఈ ఉపఖండ స్వాతంత్ర్యోద్యమానికి ఒక 'ఎల్లరాయి'గా ఉండిపోతుందనీ అన్నారు.

బెంగాల్ విభజన జరిగింది గనుక, పంజాబు విభజన కూడా తప్పదనే భావింపవచ్చును. పంజాబ్ యూనియనిస్టు పార్టీనాయకుడు మాజీప్రధాని ఖిజర్ హాయత్ ఖాన్ తివానాగారు తమపార్టీలోని ముస్లింసభ్యులు లీగునే అనుసరిస్తారనికూడా స్పష్టంచేశారు. రాష్ట్రాల విభజన పర్యవసానం దేశవిభజన, కొద్దిరోజుల్లో ముస్లింప్రాంత రాజ్యాంగ పరిషత్తుకూడా ఏర్పడుతుంది.

విభజన విషయమై నిర్ణయం సాఫీగానే జరిగిపోయింది గాని ఎల్లల నిర్ణయం వచ్చేసరికి ఇప్పటి ప్రశాంతత ఉంటుందా అనే సందేహం కలుగుచున్నది. సిల్హెట్, సరిహద్దురాష్ట్ర రెఫరెండం కార్యక్రమంకూడా తిరిగి కల్లోలానికి దారితీయవచ్చుననే గాంధీజీ ప్రభృతులు సందేహించుచున్నారు.

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రంలో రెఫరెండం నిమిత్తం లేకుండా చేయడానికి కాంగ్రెసు, పఠానునాయకులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి. ఈ రెఫరెండం కల్లోలానికి దారితీయక, ప్రశాంతంగా జరగడానికి ముస్లింలీగు, పూర్తిబాధ్యత వహించాలి.

సోదరులవలె విడిపోయి, అదే సోదరభావంతో హిందుస్థాన్, పాకిస్థాన్ రాజ్యాలు ముందుముందు వ్యవహరించాలని, వ్యవహరింప వీలున్నదనీ జిన్నాగారు అనేక పర్యాయములు ప్రకటించారు. పాకిస్థాన్, భారత యూనియన్ల అన్యోన్యత, సామరస్యం, సహకారం హెచ్చుగా ఈ విభజన జరిగే మధ్యస్థకాలంలోని సంఘటనలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.

బెంగాల్ ఎసెంబ్లీ సెక్షన్ల సమావేశంలో ముస్లింలీగు సభ్యులు ప్రదర్శించిన వైఖరే పాకిస్థాన్ రాజ్యాంగ రచనలోనూ, సరిహద్దుల నిర్ణయ మప్పుడూ, అవలంబిస్తే జిన్నాగారాశించిన సామరస్యం సాధ్యమవుతుంది.

అలాగాక భారతయూనియన్లో ఉన్న ముస్లింల ప్రతీపధోరణిని ప్రోత్సహిస్తే ప్రమాదం తప్పదు. దక్షిణాది ముస్లింల మోప్లాస్థాన్ కోరికను జిన్నాగారు బలపరచినట్లు మద్రాసు ముస్లింలీగు నాయకులు ప్రకటించిరి. జిన్నాగారు ఈవిధంగా ప్రమేయం కలిగించుకోవడం ప్రారంభిస్తే మున్ముందు అనేక క్లిష్టసమస్యలు ఏర్పడగలవు.

అగస్టు 15 వ తేదీ నటికి విభజన కార్యక్రమం యావత్తూ పూర్తికాగలదనీ, అప్పటికి రెండు అధినివేశ ప్రభుత్వాలు ఏర్పడ గలవనీ తెలుస్తున్నది. అదే సూత్రప్రకారం పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల్లోనూ తూర్పు, పడమర ప్రాంతాలకు వేరువేరు మంత్రివర్గాలను ఏర్పాటుచేయడం అవసరం. బెంగాల్ కాంగ్రెస్ నాయకుడు కిరణ్ శంకర్ రాయ్‌గారు ఈ విషయమై బెంగాల్‌గవర్నరుకు వ్రాసినారనీ, బెంగాల్ గవర్నరు మధ్యస్థకాలంలో సంకీర్ణమంత్రివర్గం ఏర్పడడం మంచిదని సలహాయిచ్చినట్లు తెలుస్తున్నది.

విభజన అనివార్యమైంది. అలాంటి పరిస్థితులలో అది సమగ్రంగానూ, సంపూర్ణంగానూ ఉండాలని కాంగ్రెసునాయకులు కోరారు. అది సత్వరంగా జరగడమూ మంచిది, అవసరము.

సుహ్రవర్దీ ప్రకటన

1 వ పేజీ తరువాయి

యావత్ప్రపంచమూ తూర్పు బెంగాలు పాదాలదగ్గర పడిగాపులుకాస్తు ఉంటేవల సింది. తూర్పు బెంగాలు పారిశ్రామిక భవిష్యత్తు చాలా సుస్థిరంగానే ఉంటుంది.

"జాతీయ నిర్మాణానికి దోహదమిచ్చే వివిధ శాఖలకు మేము సమధికంగా ప్రోత్సాహమివ్వగలం ఇతర ముస్లింరాష్ట్రాల అభివృద్ధి విషయంలో మేమంతా ఏక ముఖంగా పనిచేయగలం."

'పాకిస్థాన్ శాసనసభలో ముస్లిం బెంగాలుకు శక్తివంతమైన ప్రాతినిధ్యము' పలుకుబడి ఉంటుంది. పాకిస్థాన్ భవిష్యద్రాజ్యాంగ వ్యవస్థ నిర్మాణంలోనూ, పాకిస్థాన్ విధానాన్ని నిర్ణయించడంలోనూ, పాకిస్థాన్‌ను సౌభాగ్యవంతమైన దానిగా చేయడంలోనూ, ముస్లిం బెంగాలు యితోధికంగా సహాయపడగలదు. ఈ ఆశయాలన్నీ సాధించుకోడానికి మేము అనేక కష్టాలను ఎదుర్కోవలసి ఉంటుంది, అనేక త్యాగాలను చేయవలసి ఉంది. భోగలాలస జీవితాన్ని వదులుకోవాల్సి ఉంటుంది."

మా రాజకీయప్రాధాన్యత, మా ఆర్థిక సౌగన సంపత్తి ఇటీవలి మూలంగా ప్రపంచజాతిసమితులు మాకు సుస్వాగతం లభిస్తుంది 'ఇతరులతో సంబంధంలేకుండా ఉండాలనే సిద్ధాంతాలతో, అంతర్జాతీయత అనుకు పటాటోపాన్ని గ్రహించి, ఆసియాఖండం నాయకత్వం అనే ప్రగల్భాలతో వాగాడంబరాన్ని ప్రదర్శించే ప్రజలకన్నా మాకే ప్రపంచసమితులలో ఎక్కువ స్వాగతం లభిస్తుంది. సమధిక సౌభాగ్యాన్ని వికాసాన్ని సాధించుకొంటూ, ప్రపంచ జాతి సమ్మేళనంలో ప్రధానస్థానమాక్రమించడానికి తన లక్ష్యాభిముఖంగా సాగిపోయే ముస్లింజాతిని ఎవరూ అడ్డుకోలేరు. బెంగాలు విభజనకోసం హిందూమహాసభ తీవ్రఆందోళన సాగించింది. ఈ విభజనను బెంగాలీ ప్రజాబాహుళ్యం నెత్తిపై కాంగ్రెసు హైకమాండు రుద్దింది. ఇంతకూ, యీ రాష్ట్రవిభజన నిర్ణయం, విద్వేషము, ప్రతీకారము, నిరాశాభావాలనుండే పరిణమించడం నాకు చాలాసంతాపకరంగా ఉన్నది. ఇక యీ లక్ష్యాన్ని సాధించుకొన్న అనంతరమైనా, యీ విద్వేష, ప్రతీకారభావాలు సమసిపోతాయనే మేము ఆశించేది. పశ్చిమ బెంగాలులో ముస్లింలను అణచివేసేందుకు, హిందూమంత్రివర్గం ఎలాంటి చర్యల నవలంబించాలో సూచిస్తు వార్తాపత్రికలు ఒకటి కొకటి పోటీగా వ్రాస్తున్నాయి. ఈ అనవసరమైన ఉగ్రతను ఆపుకోవాల్సిందని నాకింకా విజ్ఞప్తి. పశ్చిమబెంగాల్ ప్రజాబాహుళ్యంయొక్క యోగక్షేమాలను కాపాడవలసినబాధ్యతగల హిందూమంత్రివర్గం, అల్పసంఖ్యాకుల హక్కుల పరిరక్షణ విషయంలో అత్యంత శ్రద్ధను విశాలదృష్టి నవలమ్బించగలదని ఆశిస్తున్నాను.

"పరిస్థితుల ప్రాబల్యం ఫలితంగా బెంగాల్ ప్రజలు విభాగితం కావడం ఎవరికీ సంతోషదాయకంగా ఉండదు. భారతదేశం లో వివిధ ప్రాంతాలలోను అధికసంఖ్యాకుల పక్షపాతానికి ప్రతీకారేచ్ఛకు గురియౌతామేమోనని అల్పసంఖ్యాకులు భయపడుతున్నారు. మన శాయశక్తులా కృషిచేసి అల్పసంఖ్యాకుల భీతిని నివారించాలి. ఒకచోట అల్పసంఖ్యాకులుగా ఉన్నవారికి, యింకోచోట అధికసంఖ్యాకులుగా ఉన్న తమవారి ఆశ్రయం లభించడం అసాధ్యం.

ఈనాడు భారతదేశం విభక్తమైనప్పటికి, యిదివరకుమాదిరే, యిప్పుడుగూడా ప్రతిచోటా హిందువులు ముస్లింలు, అన్యోన్యంగా అన్నదమ్ములవలె జీవించాలి. ప్రజాబాహుళ్యం క్షేమాన్ని కాపాడవలసిన బాధ్యతమాత్రమే యిప్పుడు కొత్తవారిచేతుల్లో పడింది. మతవివక్షతలను, సంస్కృతివిభేదాన్ని విస్మరించి, హిందూ, ముస్లిం అల్పసంఖ్యాకులను, సంపూర్ణస్వేచ్ఛను కల్పించడానికి. వారి హక్కులను కాపాడడానికి వారికి తగిన రక్షణ నిస్తూ న్యాయంగా చూడడానికి, అనువైన మార్గాలను మన మిప్పుడు పరిశోధించాలి.

"ఇంతకాలంగా మనమంతా ఒకే దారిబాటను పురోగమిస్తున్నాం. కాని ఇప్పుడు మనం పరస్పరం చీలిపోవలసివచ్చింది. తమ్ములంగా మనమార్గాలు వేరైనవి. అయినప్పటికీ అన్యోన్యత మైత్రీభావంతోటే మనం యీ విభిన్నమార్గాల ననుసరించి ముందుకు సాగిపోదాం. ప్రస్తుతానికి పరస్పర ప్రతీకారచర్యలకు సంబంధించిన భావాలకు, యితరుల మాపాదా క్రాంతం చేసుకొంటామని బెదరింపులకు స్వస్తి చెబుదాం. ఈ మార్గాల ద్వారా మూలానైనా, దగ్గిరనైనా మనసమైక్యతే ఎన్నటికీ సాధింపబడాలరు.

"ఒకేజాతి, ఒకే దృక్పథం సమష్టి ఆకాంక్షలున్న ఈ ఆవశ్యకత-వీటిమూలంగా, యిప్పుడు రెండుగా చీలిపోయిన యీ భాగాలు ఏనాటికైనా ఐక్యంకాకపోవని నే నాశిస్తున్నాను.

ముస్లిం బెంగాలుకు నే నిచ్చేసందేశ మేమంటే, "మన లక్ష్యాన్ని మనం సంపూర్ణంగా సాధించుకోడానికి గమ్య స్థానాన్ని సుఖంగా, త్వరలోనే చేర్దాం" అని. "మీ హక్కులకు, మీకు యేవిధమైన హాని సంభవించదు.

మీ ఆక్రందన నాకు వినవస్తునే ఉంటుంది, మీ సోదర ముస్లిం ప్రపంచంలోనే ఉంది, అది మిమ్ములను ఆదుకోడానికి చాలా సమీపంలోనే ఉంది." అని పశ్చిమ బెంగాలులోని ముస్లింలకు నా సందేశం.

డాక్టరు శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రకటనము

బెంగాలురాష్ట్ర విభాగ నిర్ణయము అయిపోగానే హిందు మహాసభా నాయకుడు డాక్టరు శ్యాంప్రసాద్ ముఖర్జీ యీనాటి బెంగాల్ మంత్రివర్గాన్ని వెంటనే తొలగించవలెనని యీ విధముగా ఒక ప్రకటనము చేసినాడు.

"ఆయా ప్రాంతీయ మంత్రివర్గాలకు వెంటనే ఏర్పాటు చేయడానికి ఏవయిన సాంకేతిక ఇబ్బందులు ఉన్నట్లయితే ఎంత తక్కువ కాలానికి అయినప్పటికిన్నీ సెక్షన్ 93 ను అమలుపరచడానికి అయినా అంగీకరిస్తాము.

కావలసినదిఅంతా అయింది. హిందువులు జీవించడానికిన్నీ వారి ఆస్తులను గౌరవాన్ని దక్కించుకోడానికిన్నీ భారతదేశ యూనియన్‌లో చేరడానికిన్నీ బెంగాలురాష్ట్ర విభాగము అవసరము ఉంది. బెంగాలు హిందువులను అనాక్రోశ్య చేసినారు. దీనికంతా వర్గప్రభుత్వమే కారణము. ఈ విభాగమువల్ల యీ రోజుతో ఒక నిట్టూర్పు విడిచి ఇక హాయిగా జీవించడానికి ప్రయత్నము చేయవచ్చును. జూన్ 20 వ తేదీ వంగదేశ చరిత్రలో మహాప్రసిద్ధ దినము కాగలదు. ఇక పాకిస్థాన్‌లో ఉండే లక్షలాది హిందూప్రజల విషయము కేంద్ర ప్రభుత్వమువారున్నూ పడమటి బెంగాలు వారున్నూ ఆలోచించవలసి ఉంది.

ఇప్పుడు వెంటనే బెంగాలు మంత్రివర్గాన్ని తొలగించవలెను.

ఈ విషయములో ఒక్కరోజు అయినా ఆలస్యము పనికిరాదు. మంత్రివర్గముగా వారు వ్యవహరించడానికి వారికి ఏవిధమయిన లీగల్ హక్కున్నూ లేదు. ప్రాంతీయమంత్రివర్గాలను ఏర్పాటు చేయడానికి ఏవయినా సాంకేతిక చిక్కులు ఉన్నట్లయితే సెక్షన్ 93 అమలుపరచవలెను."

ఏ. సి. ఛటర్జీ ప్రకటనము

మేజర్ జనరల్ ఏ. సి. ఛటర్జీ ఈ విధముగా ప్రకటనము చేసినాడు.

"రాష్ట్రవిభాగము కోసము మనము చేసినపోరాటములో మొదటి ఘట్టము అయిపోయింది. పరిహద్దుల నిర్ణయము దగ్గిర రెండో ఘట్టము వుంది. అక్కడ మనము అందరమూ ఏకములయి పోరాటము సాగించవలసిఉంది. ఇంతేకాదు తూర్పుబెంగాలులో మిగిలిపోయిన హిందువుల విషయమున్నూ జాతీయవాదుల విషయమున్నూ ఆలోచించేటందుకు మనము ఒక సంఘాన్ని ఏర్పాటు చేయవలెను.

విభజన నిర్ణయం: పూర్తి వివరాలు

కలకత్తా, జూన్ 20: జూన్ 3 వ తేదీన బ్రిటీషుప్రభుత్వమువారు చేసిన ప్రకటనను అనుసరించి యీరోజున చారిత్రాత్మకము అయిన బెంగాలు శాసనసభా సమావేశము జరిగింది. మామూలుగా ఇటువంటి సమావేశాలలో కనబడే పట్టాభిషేకము ఏమీ లేకుండా యావత్తు కార్యక్రమమూ ఒక్కగంటసేపటిలో సాగిపోయింది. ఈసందర్భములో ఉపన్యాసాలు చేయకూడదని నిన్ననే నిర్ణయము ఐంది. అధ్యక్షుడే అన్ని తీర్మానాలను ప్రతిపాదించినాడు. జాయింటు సమావేశము—కనీసము తిరిగి ఐకమత్యము ఏర్పడేటంత వరకున్నూ ఉండదని చాలామంది అనుకొన్నారు. అయితే జాయింటు సమావేశము పదినిమిషాలే సాగింది.

రెండుభాగాలవారున్నూ ఏకముగా ఉండ నిశ్చయించుకొన్నట్లయితే ఇప్పుడు ఉన్న రాజ్యాంగపరిషత్తులో చేరవలెనా కొత్తగా ఏర్పడే రాజ్యాంగపరిషత్తులో చేరవలెనా అనే ఒక్క విషయాన్ని మాత్రము జాయింటు సమావేశమువారు పరిష్కారము చేయవలసిన అంశము అయింది.

తొంభైమంది సభ్యులు నల్గురు ఆంగ్లో ఇండియన్లు ఒక ఇండియన్ క్రిస్టియన్‌తో సహా యిప్పుడున్న రాజ్యాంగపరిషత్తులో చేరడానికి అనుకూలముగా ఓటు ఇచ్చినారు.

126 మంది సభ్యులు-నూట యిరువది మంది ముస్లిములు, అయిదుగురు షెడ్యూల్డు తరగతుల సభ్యులు ఒక ఇండియన్ క్రిస్టియన్ కలసి 126 మంది సభ్యులు నూతనముగా ఏర్పడే రాజ్యాంగ పరిషత్తులో చేరడానికి అనుకూలముగా ఓటు చేసినారు.

కమ్యూనిస్టు సభ్యులు ముగ్గురున్నూ తటస్థులుగా ఉండి ఎవరూ ఓటు చేయలేదు.

మధ్యాహ్నము మూడు గంటలన్నరప్రాంతాన రెండు భాగాలుగా శాసనసభా సభ్యులు సమావేశము అయినారు.

బెంగాలు రాష్ట్ర విభాగము జరగవలెనా విభాగము జరిగేట్లయితే యీ భాగమువారు ఏ రాజ్యాంగ పరిషత్తులో చేరవలెను అనేదే రెండు భాగాల సమావేశాలలోనూ నిర్ణయము చేయవలసిన అంశము అయింది.

ముస్లిము మెజారిటి ప్రాంతాల సభ్యుల సమావేశములో బెంగాలు రాష్ట్రవిభాగానికి అనుకూలముగా 106 ఓట్లున్నూ బెంగాలు రాష్ట్ర విభాగానికి ప్రతికూలముగా 35 ఓట్లున్నూ వచ్చినవి.

రాష్ట్ర విభాగము విషయములో రెండో భాగము వారి నిర్ణయము తెలిసేటంతవరకున్నూ సభ్యులు కనిపెట్టుకొని ఉండవలెనని అధ్యక్షుడు చెప్పినాడు. రెండో భాగము వారి నిర్ణయము తెలియగానే యీ భాగము వారు ఇప్పుడు ఉన్న రాజ్యాంగ పరిషత్తులో చేరేదీలేక కొత్తరాజ్యాంగపరిషత్తులో చేరేదీ నిర్ణయించవలెనని అధ్యక్షుడు చెప్పినాడు. కొత్తరాజ్యాంగ పరిషత్తులో చేరడానికి 107 మంది సభ్యులు అనుకూలముగా ఓటుచేసినారు: ఇందుకు ప్రతికూలముగా 34 మంది సభ్యులు ఓటు చేసినారు.

ఈ రెండుఅంశాలతోపాటు మరిఒక అంశాన్నికూడా ముస్లిము మెజారిటీభాగమువారు నిర్ణయము చేయవలసివచ్చింది.

సిల్హెట్ జిల్లాలో రిఫరెండము తీసుకొన్నప్పుడు ఆ జిల్లావారు యీ భాగము వారితో చేరడానికి అనుకూలముగా ఉన్నట్లు తెలిస్తే ఈ భాగమువారు సిల్హెటు జిల్లాను కలుపుకొంటారా అనే విషయాన్ని అధ్యక్షుడు ఓటుకు పెట్టినాడు. సిల్హెట్ జిల్లాను కలుపుకోడానికి అనుకూలముగా 105 మంది ఓటు చేసినారు. ప్రతికూలముగా 34 మంది ఓటుచేసినారు.

ముస్లిమేతర మెజారిటి భాగమువారి సమావేశములో బెంగాలురాష్ట్ర విభాగానికి 58 ఓట్లు అనుకూలముగానూ 21 ఓట్లు ప్రతికూలముగానూ వచ్చినవి. ఇప్పటి రాజ్యాంగపరిషత్తులో చేరే విషయములోనూ యీ విధముగానే ఓట్లు వచ్చినవి.

రెండుభాగాలవారున్నూ సమావేశము చాలించేలోపల ఆ యా అంశాలలో ఓట్ల ననుసరించి అధ్యక్షులు ప్రకటించినారు.

ఆ యా రాజ్యాంగ పరిషత్తులకు సభ్యులను ఎన్నుకొనేటందుకు నామినేషన్ కాయితాలు జూన్ 30 వ తేదీన కానీ అంతకు ముందుగాకానీ దాఖలుచేయవలెననీ ముస్లిమేతర మెజారిటి భాగమువారి పోలింగ్ జూలై 4 వ తేదీన జరుగుతుందనీ ముస్లిము మెజారిటి భాగమువారి పోలింగ్ జూలై 5 వ తేదీన జరుగుతుందనీ వెల్లడించినారు.

యీ రోజు జరిగినదంతా గవర్నర్ జనరల్‌కు తెలియపరిచిన తరువాత యీ విషయము అధికార ప్రకటనము జరుగుతుంది.

ముస్లిమేతర మెజారిటి భాగమువారు బెంగాలురాష్ట్ర విభాగాన్ని అంగీకరించిన తరువాత కాంగ్రెసుపార్టీ నాయకుడు కిరణశంకరరాయి ప్రస్తుతే ముస్లిము లీగు మంత్రివర్గాన్ని రద్దుచేసి రెండుభాగాల వారికిన్నీ రెండు మంత్రివర్గాలను కొత్తగా ఏర్పాటు చేయవలెనని బెంగాలు గవర్నరుకు తెలియచేసినాడు.

ఉభయ భాగాలవారున్నూ బెంగాలు రాష్ట్రవిభాగాన్ని అంగీకరించినందువల్ల బెంగాలు ముస్లిములీగు మంత్రివర్గము పంగతి ఏమిటి అని రాజకీయవేత్తలు ఆలోచిస్తూ ఉన్నారు. ఈవిషయము యిటీవల బెంగాలుగవర్నరు పార్టీనాయకులతో ఆలోచించినట్లున్నూ ఏ నిర్ణయానికిన్నీ రానట్లున్నూ తెలుస్తూ ఉంది. రెండు భాగాలకున్నూ రెండు నూతనమంత్రివర్గాలు ఏర్పడవలెనని కాంగ్రెసువారు అంటున్నారు. అంతా ఒక దారికి వచ్చే వరకున్నూ యిప్పటి ముస్లిములీగు మంత్రివర్గమే అధికారములో ఉండవలెనని ముస్లిములీగు నాయకులు అంటున్నారు.

ఒక్కొక్కరు యీ విషయములో ఒక్కొక్క అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు కాబట్టి సెక్షన్ 93 అమలుపరచడము ఉత్తమము అని కొందరు పెద్దలు అంటున్నారు.

బెంగాలురాష్ట్రవిభాగానికి సంబంధించినవి 5053 సమస్యలు ఉన్నవి. ఈసమస్యలను ఆ కేకకమిటీలు ఏర్పడి పరిష్కారము చేయవలెను. ఇందుకు ఒక సార్వభౌమ సంఘాన్ని కేంద్రములో ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటుచేయవలసి ఉంది.

రాష్ట్రపతి ప్రకటన

కలకత్తా, జూన్ 20: వంగరాష్ట్ర విభజన జరగవలసిందేనని శాసనసభ నిర్ణయించిందికదా, మీ అభిప్రాయ మేమిటని విలేఖరి ప్రశ్నించగా రాష్ట్రపతి ఆచార్య కృపలానీ ఏమీ చెప్పడానికే నిరాకరించాడు. "ఈ విభజనను నేను హర్షించడం లేదు" అనిమాత్రం అన్నాడు.

కృపలానీ సమాలోచన

రాష్ట్రపతి కృపలానీ బెంగాల్ కాంగ్రెసునాయకులతో విభజనసమస్యనూ, తదితర రాజకీయసమస్యలనూ గురించి చర్చిస్తున్నాడు. కలకత్తానుంచి జూన్ 23 వ తేదీ ఉదయం ప్రయాణమవుతాడు.

మార్షల్ పథకం

(1-వ పేజీ తరువాయి)

ఒకరినొకరు దోపుడుచేట్ల వాళ్ళ నెందుకు పురికొల్పాలి? యుద్ధ కళంకితమైన యూరోపు, ప్రపంచాల సమస్య ను ఈ దృష్టితోనే పరిష్కరింపజేయాలని నేను ప్రయత్నిస్తున్నాను."

అమెరికా పథకానికి అనుగుణంగా వచ్చేవారంలో విదేశాంగ మంత్రుల సమష్టి సమావేశం జరపాలన్న 'ఫ్రాన్స్ నిర్ణ' యాన్ని ప్రకటించడంలో పందీనికి ముందు బెవిన్, చప్పట్లమధ్యలో ప్రసంగిస్తూ వచ్చినప్పుడు కూడా కామన్సుసభలో అయనను గౌరవిస్తూ హర్షధ్వానాలు చెలరేగాయి. అప్పుడాయన 'ఈ మహాదవకాశం సక్రమంగా వినియోగింపబడేటట్లు చూడ్డానికి బ్రిటిషు ప్రభుత్వం తన సర్వశక్తులూ ఉపయోగించి కృషిచేస్తుంది" అని అన్నాడు.

యూరపు ఆర్థికక్షేత్రంలో పెరుగుతున్న ఐక్యతను అనుసంధించడం కోసం ప్రయత్నిస్తూ మాస్కోలో తాను గడపిన ఆరు వారాలూ వృథాఅయి పోయాయనీ, ఇక ముందు తానా విధానం అవలంబించబోవడం లేదనీ ఆయన కామన్సు సభ్యులకు తెలియజేశాడు.

'మార్షల్ సూచనలను ప్రకటించడంతోటే వాటిని నేను ఆత్మీయతతో పట్టుకున్నాను. యుద్ధానంతరం యూరపు ఆర్థిక విధానాన్ని అంతా సమగ్రంగా చూడడానికి ఇదే మనకు లభించిన ప్రథమావకాశం. అసలు ఏంకావాలో అమెరికాకు చెప్పి, ఒక పథకాన్ని తయారుచేసే బాధ్యత బ్రిటనుది అని నేను మొట్టమొదట అన్నాను. నా అభిప్రాయాన్ని మంత్రివర్గం వెంటనే అంగీకరించింది." అని కూడా ఆయన అన్నాడు.

రష్యాకు కామన్సుసభ్యుల హెచ్చరిక

లండన్, జూన్ 20: "ఐరోపా పునర్నిర్మాణానికై జార్జి మార్షల్ సూచించిన ప్రణాళికను పరిశీలించేందుకుగాను వచ్చే వారం జరుగనున్న సమావేశానికి రావలసిందిగా బ్రిటీషు ఫ్రాంసులు సమష్టిగా పంపిన ఆహ్వానాన్ని మాలటోవ్ త్రోసిపుచ్చి సమావేశంలో పాల్గొనడానికి నిరాకరిస్తే, యిక సోవియట్ రష్యా ఆమోదంతో నిమిత్తంలేకుండానే, మార్షల్ ప్రణాళికను ఆచరణలో పెట్టే కార్యక్రమాన్ని బ్రిటన్, నిర్వర్తించుకొంటూ ముందుకు సాగిపోతుంది" అని కామన్సు చర్చలో పాల్గొన్న కన్సర్వేటివ్, లేబరు వక్తలు, గతరాత్రి రష్యా నుద్దేశించి స్పష్టంగా ఒక హెచ్చరిక చేశారు.

చర్చలో పాల్గొన్న వక్తలలో ఒక కమ్యూనిస్టు సభ్యుడు, ఒక స్వతంత్ర సభ్యుడు మినహాయిస్తే మిగతా వారంతా, బెవిన్ తన మాటలు సహనాన్ని తగ్గించుకోవాలని, సోవియట్ యూనియన్ పరిష్కార సమాధానం ఇవ్వకపోతే, బ్రిటీషుప్రభుత్వం తరఫున అమెరికాకు ఒక ప్లాను తయారుచేసి నివేదించే విషయంలో ఏ విధమైన విలంబనను సహించకూడదని హెచ్చరించారు.

భారతరాజ్యాంగ శాసన సవరణ

(1-వ పేజీ తరువాయి)

ఏమైనా ఉంటే పరిస్థితి బిల్లుకు ఒక నిర్దిష్టమైన ఆకారం ఇస్తారని తెలుస్తున్నది.

సవరణ బిల్లులోని వివరాలను వెలిబుచ్చకుండా పార్లమెంటు నిర్బంధంగా అత్యంత రహస్యంగా ఉంచుతున్నారు. ఈ భారతదేశ, అనివేశ రాజ్యాల స్థాపన ఏ సూత్రాల ననుసరించి జరుగగలదియున్నదీ ఈ బిల్లులో స్థూలంగా నిర్వచించబడినదని మాత్రం తెలుస్తున్నది.

ప్రాదేశిక విభజన ఆర్డర్-ఇన్-కౌన్సిలు ద్వారా అమలుపరుపబడుతుందని తెలుస్తున్నది. ఉభయ రాజ్యాంగ పరిషత్తులకు అధికారం దత్తం చేయబడుతుంది; ఉత్తరోత్తరా రాజ్యాంగాన్ని యథేచ్ఛగా సవరించడానికికూడా ఈ పరిషత్తులకు అధికారం ఉంటుంది.

భారత సంస్థానాల విషయం అపరిష్కృతంగానే వదిలివేయబడినది.

అయితే, ప్రస్తుతం ఎన్ని ప్రతిబంధకాలు కల్పిస్తున్నా ఉత్తరోత్తరా సంస్థానాలన్నీ రాజ్యాంగపరిషత్తులో చేరితీరవలెనని కాంగ్రెసువారు మాత్రం దృఢంగా విశ్వసిస్తున్నారు.

బెంగాలు విభాగం కావలెనని నిర్ణయమైపోయింది; ముప్పావిక మూడు పాళ్లు పంజాబుకూడా విభజన జరగాలనే నిర్ణయిస్తుంది.

ఈ నిర్ణయాలను పురస్కరించుకొని ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వంలో ఏమైనా మార్పువస్తుందా అన్న విషయంగురించి రాజకీయ వర్గాలలో మళ్లీ ఊహాగానం బయలుదేరింది. 1947, అగస్టు 15 వ తేదీ కల్లా అధినివేశ ప్రభుత్వాలు ఏర్పడనవి; ఇప్పట్నుంచి దానికి సంగం తయారు చేయవలసిఉంటుందని అనుకుంటున్నారు. జూన్ మాసాంతంలోగా పంజాబు విభజనవిషయమైకూడా నిర్ణయంజరిగిపోతుంది.

సరిహద్దురాష్ట్రం విషయం అప్పటికికూడా తేలదు. కాబట్టి పాకిస్థాన్ నాయకులకు ప్రత్యేక ప్రభుత్వాన్ని స్థాపించుకోడానికి ఉన్న వ్యవధి ఆరువారాలు మాత్రమే. ఈ ఆరువారాల్లోనూ వారు అవసరమైన సన్నాహాలన్నీ చేసుకోవలసిఉంటుంది.

భారత సమితిలోంచి వేరుపడిపోవడం విషయమై ఆయా ప్రాంతాలు నిర్ణయాలు చేసి ఆ నిర్ణయాలు అధికారరీత్యా ప్రకటించబడగానే, ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వాన్ని రెండు "ద్విజాతి ప్రభుత్వంగా" పునర్నిర్మిస్తారని తెలుస్తున్నది. తాత్కాలిక ప్రభుత్వంలో ఇప్పుడున్న ముస్లిం సభ్యులు ప్రత్యేకంగా పాకిస్థాన్ ప్రాంతాల వ్యవహారాలుమాత్రమే చూస్తూ ఉంటారు; అలాగే మిగతావారుకూడా మిగతప్రాంతాలపరిపాలన చూస్తూ ఉంటారు, ఉభయ ప్రాంతాలకూ సంబంధించిన వ్యవహారాలను రెండు వర్గాలు కలిసి సమష్టిగా పరిష్కరిస్తవి. అయితే, గవర్నర్ జనరల్-ఇన్-కౌన్సిలు అన్న పదంలో చట్టరీత్యా మార్పేమీ ఉండదు; ఈ నడమంత్రపు ఏర్పాటు అధినివేశ హోదా వచ్చేవరకు అమలులో ఉంటుంది. పైన చెప్పిన విధంగా మంత్రివర్గ విభజన చేస్తే మంత్రుల పదవులను కూడా పునర్విభజించవలసి ఉంటుంది. తాత్కాలికప్రభుత్వంలో ఉన్న లీగు ప్రతినిధులు ఒక ప్రత్యేక సెక్రటేరియట్ ను నిర్మించడం ఇత్యాది సన్నాహాలన్నీ అగస్టు 15 వ తేదీలోగా పూర్తి చేయవలసి ఉంటుంది; పైనచెప్పిన నడమంత్రపు ఏర్పాటు వల్ల, వీరికి ఈ పనులన్నీ చేసుకోడానికి తగినంత అవకాశం లభిస్తుంది. అగస్టు 15 వ తేదీ కల్లా అన్ని శాఖలలోనూ విభజనసమాప్తం కాదు; నావికా, కంట్రోళ్లు, రక్షణ, ఇత్యాది శాఖలకు సంబంధించి సంతరరకూ ఇప్పటి ఏర్పాట్లే ఇంకా కొన్ని ఏళ్లవరకూ అమలులో ఉండవలసి రావచ్చును; విభజన పూర్తిఅయేవరకూ ఇప్పటి ఏర్పాట్లే అమలులో ఉండాలని ఉభయ ప్రభుత్వాలు, ఒడంబడిక చేసుకోవలసి ఉంటుంది.

పాకిస్థాన్, సైన్యంలో చేరవలెనా లేక భారతసమితి సేనలోనే ఉండవలెనా అన్నది సైనికులే యిష్టా యిష్టాలకే వదిలివేస్తున్నారు. అయినప్పటికీ తాత్కాలికంగా పాకిస్థాన్ ప్రాంతాల రక్షణకు ఏవోకొన్ని పటాలాలను వెంటనే నిర్ణయించవలసి ఉంటుంది. సైన్యవిభజన వివరాలన్నీ తేలేవరకూ, ఉభయ అధినివేశాలకూ ఒకే సర్వసేనాని ఉంటాడు; సైన్య నిర్వహణ బాధ్యత చేసుకుమాత్రమే రక్షణశాఖా మంత్రిగా ఉంటుంది.

చైనా అంతర్యుద్ధం

కమ్యూనిస్టుసేనల విజృంభణ

పెకింగ్, జూన్ 19: ప్రభుత్వసేనలు మంచూరియా రాజధాని చాంగ్‌చున్‌ను వదిలిపెట్టి వచ్చేస్తున్నవని, మంచూరియా నుండి పూర్తిగా తిరోగమించేందుకు అది ప్రారంభమనీ విశ్వసనీయమైన వర్గాల ద్వారా వార్తలు వస్తున్నవి. చైనాప్రభుత్వపు మొదటిసేన ఇప్పుడు చాంగ్‌చున్ రైల్వే దక్షిణభాగాన పోరాడుతున్నట్లు తెలుస్తున్నది. ఈమధ్య నాంకింగ్‌లో జరిగిన సైనికాధికారుల సమావేశంలో జనరల్ చాంగ్‌కైషేక్, జనరల్ సున్‌లిజెన్‌లు చాంగ్‌చున్‌ను వదులుకొని ముక్డెన్ రక్షణలో బలాన్నంతా కేంద్రీకరించడానికి నిశ్చయించారు. అవసరమైతే ఉత్తర చైనాలోని మిగిలిన రాష్ట్రాలను బలపరిచేటందుకు ప్రభుత్వం మొత్తం మంచూరియానే వదులుకొనటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

చాంగ్‌కైషేక్ ప్రకటన

నాన్కింగ్, జూన్ 20: కమ్యూనిస్టులు ప్రధాన రైల్వే కేంద్రాలమీదా, ప్రధాన పారిశ్రామికం 'యింగ్‌కౌ'మీదా కట్టిడబ్బులు తీసినప్పటికీ, పరిస్థితి 'నిరాశావహం'గా లేదని చాంగ్‌కైషేక్ స్టేట్ కౌన్సిల్‌లో ప్రకటించాడు. ప్రభుత్వసేనలు మంచూరియా ఆధుపట్లయిన ముక్డెన్, చాంగ్‌చున్‌లను నిలుపుకుంటవనే నమ్మకాన్ని వెల్లడించాడు. ఈయన మాట్లాడుతున్నప్పుడు మిగిలిన అభిజ్ఞాలు పరిస్థితి చాలా క్లిష్టంగావున్నదనీ, మొత్తం రాష్ట్రమంతా ప్రభుత్వం చేతులనుంచి జారిపోయే అవకాశంవున్నదనీ అభిప్రాయం వెల్లడించారు.

వరదలవల్ల 100 మంది చైనాప్రజల మరణం

హాంకాంగ్, జూన్ 20: సీక్యాంగ్ నదివరదలవల్ల కాంటన్ రాష్ట్రంలో వేలకొద్దీ జనం ఇళ్లువదలిపెట్టి పారిపోయినారు. వరదలవల్ల 100 మంది చనిపోయినట్లు తెలుస్తున్నది. వందలకొద్దీ పూరిళ్లు కొట్టుకొనిపోయినవి. సీక్యాంగ్ తూర్పు పాయినిదవున్న టంగ్ఫూన్, పైవాలు 15 అడుగుల నీళ్ళలో నిండినవి. పెరల్ నదివరదలు ఇంకా ఎక్కువవుతూనే వున్నవి. — అ. ప్రె.

స్టెర్లింగ్ బాకీపరిష్కార సంప్రతింపులు

రెండు రాయబారవర్గాల అవసరం ఉండదు

మధ్యకాలంలో రేపను తప్ప మరోమార్గం లేదు

లండన్, జూన్ 19: స్టర్లింగ్ బాకీ పరిష్కారం విషయమై బ్రిటిషు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపడానికిగాను పాకిస్థాన్ ప్రభుత్వం తరఫున ఒక ప్రతినిధివర్గం, భారతయూనియన్ ప్రభుత్వం తరఫున మరియొక ప్రతినిధి వర్గం లండన్ కు వెళ్ళవలసి ఉంటుందని లోగడ ఇండియాకు వచ్చిన వార్తలు పూర్తిగా నిరాధారమైనవి యివ్వాళ లండన్ లో అధికారపూర్వకంగా ప్రకటించబడింది." అని రాయిటరు విలేఖరి కీడ్సి గాంప్ బెల్ వ్రాస్తున్నాడు. స్టర్లింగ్ బాకీ సమాలోచనలలో పాల్గొనేందుకు 2 ప్రతినిధి వర్గాలను పంపాలని భారతీయులే ఒకవేళ నిశ్చయించుకొన్నట్లయితే, అందుకు బ్రిటన్ అభ్యంతరపెట్టదు. ఎందుచేతనంటే, యిలాంటి విషయాలపై భారతదేశమే స్వతంత్రంగా నిర్ణయం చేసుకోవాల్సి ఉంటుంది గనుక. బ్రిటన్, భారతదేశానికివ్వవలసిన స్టర్లింగ్ నిల్వలన్నీ రిజర్వు బ్యాంకులోనే కేంద్రీకృతమై ఉండడంచేత, రిజర్వు బ్యాంకు విభాగితం కానంతవరకు, స్టర్లింగు బాకీ సంప్రదింపులకు భారతప్రభుత్వం తరఫున ఒక్క ప్రతినిధివర్గమే లండన్ కు వస్తుందని బ్రిటన్ భావించడానికి ఆధారముంది.

రిజర్వు బ్యాంకును అవిభక్తంగా ఉంచాలనే...

అగ్నిప్రమాదం

'లీగ్ కౌన్సిలు సమావేశ దృశ్యాలు

ప్రతికూలవాదులపై దౌర్జన్యప్రయోగం

బెంగాల్ విభజన : లీగ్ నాయకులభావాలు

ముస్లిములీగు కవున్సిల్ సమావేశములో జిన్నా ప్రసంగించినపుడు ముస్లిములు హాహాకారాలు చేశారు. మరికొంతమంది నిరుత్సాహులయిపోయినారు. క్రమశిక్షణతో వున్నా ఏమి అంటే ఏమి అవుతుందో అనే భయముతో నున్నా అంపకాలలు...

బెంగాలు రాష్ట్రీయ ముస్లిము లీగు కార్యదర్శి అబ్దుల్ హాషిం పంజాబు ముస్లిములీగు కార్యదర్శి మియాన్ ముంతాజ్ దౌలతానా ముస్లిములీగు కవున్సిల్ సభ్యుడు మియాన్ ఇఫ్తికర్ ఉద్దీన్ మొదలయిన లీగు నాయకులు ముస్లిములీగు కవున్సిల్ లో ఉపన్యసించడానికి ప్రయత్నము చేసినారు. కాని వారు ఉపన్యసించడానికి వీలుకలగలేదు.

మౌలానా హజరత్ మోహానీ ఎంతో త్యాగము చేసిన ముసిము నాయకుడు. 75 సంవత్సరాల వృద్ధు. ...

బెంగాలు హిందువులు

బెంగాలు ముస్లిములు

స్వతంత్ర పఠానిస్థాన్ లక్ష్య నిర్వచనం

వివిధవర్గాలకూ సరిసమానహక్కులు ఉండగలవు

పఠానిస్థానే కావలెనో, పాకిస్థానే కావలెనో నిర్ణయించండని ప్రజలకు ఖాన్ సాహెబ్ ఉద్బోధ

పెషావరు, జూన్ 20: పఠానిస్థాన్ లక్ష్యాలను గురించి డాక్టరు ఖాన్ సాహెబ్ ఈ విధముగా వివరించినాడు.

పఠానిస్థాన్ స్వతంత్ర సోషలిస్టురాజ్యముగా ఉంటుంది. ప్రతివారున్నూ హిందువులు, సిక్కులు, క్రిస్టియన్లు, ముస్లిములు సరిసమాన హక్కులతో సర్వస్వతంత్రులుగా ఉంటారు. అందరికీ సరిసమానము అయిన అవకాశాలు ఉంటవి. బీదవారు, ధనవంతులు అనే భేదములేకుండా అందరి పిల్లలకు ఉచితముగా విద్య చెప్పడము జరుగుతుంది. భూమి ప్రభుత్వానికి సంబంధించిందిగా ఉంటుంది. సాగుచేయుకలవారికి అందరికీన్నీ సరిసమానముగా భూమిని ఇవ్వడము జరుగుతుంది. ఇతరుల కాయకష్టముమీద మరొకరు జీవించడము అంటూ ఉండదు. ఇది పఠానిస్థాన్ స్వరూపము. కాబట్టి పఠానులకు ఇటువంటి పఠానిస్థాన్ కావలెనో లేక పాకిస్థాన్ కావలెనో పఠానులే నిర్ణయించుకోవలెను.

అబ్దుల్ గఫర్ ఖాన్

పెషావరు, జూన్ 20: ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ యీరోజున ఢిల్లీ నుంచి ఇక్కడికి తిరిగివచ్చినాడు. ఆయనవెంట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి మియాన్ జాఫర్ షా విద్యాశాఖమంత్రి యాహ్యాజాన్ ఖాన్ పెషావరు వచ్చినారు.

సిల్హెట్ భవిష్యత్తు

లీగ్ అధ్యక్షుని ప్రకటన

గౌహతి, జూన్ 20: అస్సాము రాష్ట్రీయ ముస్లింలీగ్ అధ్యక్షుడు అబ్దుల్లా గారల్ హాక్ ఈరోజున ఒక ప్రకటనము చేసినాడు. సిల్హెట్ జిల్లా వారందరున్నూ తూర్పు బెంగాలులో చేరడానికి రెఫరెండము పెట్టినప్పుడు ఓటుచేయవలెనని ఆ ప్రకటనములో తెలియచేసినాడు. అస్సాములో యిదు పూర్వము సిల్హెట్ జిల్లా ఒక బరువుభారముగా ఉంటూ ఉండేదనిన్నీ అస్సాము వారికి ఇష్టములేక పోయినప్పటికిన్నీ బలవంతముగా అస్సాములో కలిపివేసినారనీ నూరుల్ హక్ ఆ ప్రకటనములో వివరించినాడు.

'పంజాబువిభజననిర్ణయసమయాన ఏవిధమైన సంరంభం పనికిరాదు'

వివిధపార్టీనాయకుల సమిష్టి విజ్ఞాపన

లాహోరు, జూన్ 20: పంజాబు ఎసెంబ్లీలో ముస్లిముపార్టీ నాయకుడు ఖాన్ ఇఫ్తికర్ హుస్సేన్ ఖాన్ (మామ్డోట్), కాంగ్రెసుపార్టీ నాయకుడు లాలా భీమసేన్ సచార్ పంథిక్ పార్టీ నాయకుడు సర్దార్ స్వర్ణ సింగ్ పంజాబు ప్రజలను ఉద్దేశించి ఈ దిగువ విజ్ఞాపనము చేసినారు:

"పంజాబురాష్ట్రీ విభాగాన్ని గురించి నిశ్చయించే సందర్భములో పంజాబు శాసనసభ రెండుభాగాలవారి ప్రత్యేక సమావేశాలలో కానీ, జాయింటు సమావేశములో కానీ ఉపన్యాసాలు చేయవలసిన అవసరము లేదనే నిర్ణయాన్ని అన్ని పార్టీలవారున్నూ అంగీకరించినారు. ఈ సంవత్సరములో పంజాబు శాసనసభవారు 1947 జూన్ 23వ తేదీన సమావేశము అవుతారు. ఈ సమావేశ సమయములో ఏ విధమయిన సంరంభముకానీ, సభలోపల కానీ, వెలుపలకానీ ఏ విధమయిన నినాదాలు చేయడము కానీ పనికిరాదని అన్ని పార్టీలవారున్నూ అంగీకరించినారు. ..."

మాండోత్ నవాబ్ ఢిల్లీ ప్రయాణం

పంజాబు విభజన సంఘాల స్థాపన

పార్టీనాయకుల నిర్ణయాలు

కేంద్రప్రభుత్వోద్యోగులు

ఎవరెవరు పాకిస్థాన్ కు వెళ్లేదీ

జూన్ 27 లోపుగా లెక్కతయారీ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 19: భారతదేశ ప్రభుత్వఉద్యోగులు ఇంకముందు భారతదేశప్రభుత్వములోనే ఉద్యోగము చేసేదీ లేక పాకిస్థాన్ ప్రభుత్వములో ఉద్యోగము చేసేది తెలుసుకోవడము ...

అస్సాంరాష్ట్రం ముస్లిం భాగము

లీగుసభ్యుల విడుదల

ఆంధ్రరాష్ట్రం

"నేను మొదట ఆంధ్రుడను, తరువాత భారతీయుడను"-అనే దృక్పథంతో ఆంధ్రోద్యమానికి ... "ఆంధ్రరాష్ట్రం" ... యథార్థ ఆంధ్రాభిమానుల కందరకూ ఇది ప్రచారకాంగము.

సంపాదకుడు: నండూరి వేంకటేశ్వరరావు.

సాలు చందా: నాలుగు రూపాయలు. ఏజన్సీ షరతులకూ, ఇతర వివరాలకూ వెంటనే వ్రాయండి.

మేనేజరు, 'ఆంధ్రరాష్ట్రం' 19/69, గవర్నరుపేట, బెజవాడ

ప్రకటన

రెడ్డిజన సంఘం, మద్రాసు.

ఉన్నత విద్య నభ్యసించగోరు రెడ్డి విద్యార్థులనుండి, స్కాలర్ షిప్పులకొరకు దరఖాస్తులు, జూలై 15వ తేదీలోగా సెక్రటరీ గారికి చేరులాగున పంపవలెను. నిబంధనలకొరకు, మీ అడ్రసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు జతచేసి సెక్రటరీ, 2, దేవిశ్రీ స్ట్రీట్, మైలాపూర్, మద్రాసుకు పంపండి.

శ్రీరాజా రంగయ్యప్పారావు అండ్ ముందూరి వెంకటరెడ్డి కాలేజ, బెజవాడ.

తిరిగి తెరచు తేదీ 23-వ జూన్ 1947.

కావలెను

శరీరమును

ఆతంక నిగ్రహమాత్రలు

శిశుపోషణి

తేలుమందు

చికిత్సకంటె నిరోధం ఉత్తమం

CROOKES'
HALIBUT OIL
for natural resistance!

DJK 9387

USE UMA
GOLD COVERING ARTICLES
STONE RINGS WHITE GREEN BLUE RED ETC. EACH Rs 2-12-0
PHOTO RINGS KRISHNA SAI BABA NETAJI GANDHI NEHRU ETC. EACH Rs 2-0-0
ఉమా గోల్డు కవరింగు వర్క్సు.
ఉమా మహల్, మచిలీపట్నం.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నములననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవచ్చును. కాన పరము ప్రమాణములుగ నెంచరాదు.]

జూలై 22 వ తేది మొదలు
28 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి (మిథునం) కుజ శుక్ర రాహువులు (వృషభం) గురువు (తుల) బుధ శనులు (కర్కటకం) చంద్రుడు (కటకం, సింహ, కన్య, తుల) 22 గురు చంద్ర - కుజ చంద్ర (కేంద్రం), 23 రాహుచంద్ర (కేంద్రం) 24 శుక్ర చంద్ర (కేంద్రం) 25 కుజచంద్ర, రాహుచంద్ర (కోణం), 25 శుక్ర చంద్ర (కోణం), 27 బుధ చంద్ర (కేంద్రం), 28 రవి చంద్ర(కోణం) శని చంద్ర (కేంద్రం)

ధరలు

ప్రత్తి (జారిల్లా)నూలు - వస్త్రాలు

ఈవారంలో కుజ రాహువులు ఒకే రాశిలో ఒకే నక్షత్రంలో ఎదురు అవుతారు. అందువల్ల మార్కెట్టులో జోరు తగ్గుతుంది. నూలు-వస్త్రాలకు నిలకడ.

వెండి-బంగారాలు

వ్యాపారం జోరుగతో కూడియుంటుంది. ఎగుడు దిగుడులు ఎక్కువగా యుంటవి. జాగ్రత్త అవసరం.

వాటాలు

చలామణి అస్థిరం-స్పెక్యులేషన్ నష్టం.

ధాన్యములు-ఆహారవస్తువులు

పొట్టుధాన్యములకు నిలకడ-నూనెలూ, వేరుశెనగ, అవిసెలూ, ఆముదాలూ, అస్థిరంగా యుంటవి. పసుపూ, మసాలా దినుసులూ కొంత తగ్గుతవి.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 24 సాయంత్రంవరకూ, మీ ఆలోచనలలో నిర్ణయం కుదరదు. వ్యాపార ఉద్యమాలలో ముందుకు పోవలెనని తీవ్ర ప్రయత్నాలు చేస్తారు. కానీ ఎదురుచూచే సహాయం రానందువల్ల అవకాశాలు జారిపోతూ యుంటే చూస్తూ ఉండవలసి వస్తుంది. వ్రాతలూ, పరిష్కారాలూ వారాంతంలో మంచి ఫలితం ఇవ్వగలవు. ప్రయాణంకూడా కూడివస్తుంది. 27 శుభవార్త. 28 మిత్రదర్శనం.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి మృగశిర 1 2 పాదాలు)

ఈవారంలో 22, 27, 28 ముఖ్య పరిష్కారాలకూ మీ ఆలోచనలను కార్యక్రమంలో పెంచడానికి అలకూలం. మీ ప్రయత్నాలు ఎక్కువ ఉద్యోగులలో కూడియుంటవి. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలు అనుకూలంగా అగపడి తుదకు ఒక మిత్రుని ప్రవేశంవల్ల ఆగిపోగలవు. కృత్తిక వారు మాత్రం అన్ని పనులు జాగ్రత్తగా కలిగి యుండవలసి అవసరం. ఆరోగ్యభంగం, మానసికంగా ఒత్తిడి కలిగేసూచన ఉన్నవి. మీరు ఏది మాట్లాడినా ఇతరులకు ప్రచారం చేసే అవకాశం ఇవ్వరాదు. ఇతరుల కుటుంబ వ్యవహారాల్లో జోక్యంవద్దు.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఈవారంలో ముఖ్యగ్రహబలం అంతా క్షీణించి ఉంటుంది. కుటుంబంలో ప్రస్తుతం ఆరోగ్య ఆర్థిక పరిస్థితులనుగురించి పంపిన పనులు విపరీతంగా కలిసుంది. మానసికంగా కష్టాలు నొప్పిగాయుండవు, భోజనసౌఖ్యం లేకపోవడం, కానీ గురుదేవుని అనుగ్రహంవల్ల ఒక్కొక్క కష్టాన్ని తెమ్మదిగా దాటుకొనగలుగుతారు. ఉద్యోగస్థుల్లో కార్యక్రమం భరించి నడవదు. 23, 24 ల్లో పరిష్కారాలు లాభకరం.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 22 చిన్న ప్రయాణం బంధు మిత్రులతో ముచ్చటింపులూ, విందు వినోదాలతో ఎక్కువకాలం గడుస్తుంది. 23,24 లో మీ అభిప్రాయం పరిగాయలు. స్వశక్తిం మరచి ఇతరులపై ఆధారపడడం వల్ల పొరపాటు ఎక్కువగా యుంటవి. 25 26 ల్లో ముఖ్యపరిష్కారాలూ వ్రాతలు ముగింపులు లాభకరం. డబ్బు చేతికి వస్తుంది. వారాంతంలో ప్రయాణావశ్యకత ఎక్కువగా యుంటుంది. కాని సాగడం కష్టం 26 శుభవార్త.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఈ వారంలో పరిస్థితులు గతవారంలో కన్నా కొంత మేలుగా యుండగలవు. చేసిన ఆలోచనలు కలసిరావడంవల్ల తృప్తి కలుగుతుంది. ఆరోగ్యం కూడా మేలుగా యుండగలదు. తెల్పించలేని వాగ్దానాలు చేయవలసిన పరిస్థితులు కలుగవు. మిత్రులతో ఉత్సాహంతో ఎక్కువకాలం గడుపుతారు. 23, 24 ప్రయాణానికి, 27 28 పరిష్కారాలకూ అనుకూలం. ఇంట్లో శుభసంతోషాలకై ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. 23 శుభవార్త.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త, చిత్త 1, 2పాదాలు)

ఈ వారంలో 22 ముఖ్యపరిష్కారాలూ, వ్రాతల ముగింపులూ, 26, 27 ల్లో ప్రయాణం ముఖ్యులను కలవటం లాభకరం. వ్యాపార ఉద్యమాలలో తగు సహాయం కలిగి లాభం పొందగలుగుతారు. దూరమందున్న ఆప్తులవద్ద నుండి క్షేమవార్తలు తెలుసుకొనగలవు. మిత్రులతో ఎక్కువ కాలం గడుస్తుంది. సారస్వత ప్రయత్నాలూ, ఆధ్యాత్మిక చింతా నిర్విఘ్నంగా సాగగలవు. మొత్తంమీద మాట నిలుపుకొని గౌరవం పొందగల్గుతారు.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పాదాలు)

ఈ వారంలో కృత్తికలో కుజ రాహువుల ఎదురు సంచారం, కుటుంబ ఆర్థిక పరిస్థితులలో కొంత అలజడిని కల్గించగలదు. గురుని అనుగ్రహంవల్ల క్రియ వినయ ప్రవాహం కన్పడుతుంది కాని మీరు చేసే ఏ పనిలోనూ తృప్తి ఉండదు. ఆప్తులను ఎదిరించవలసిన పరిస్థితులు కలుగుతవి. మొత్తంమీద మీ సమయజ్ఞతను ప్రతిభను ఆచరణాన్ని వినియోగించవలసినపరిస్థితులు కలుగుతవి. ఉమ్మడి వ్యాపార పరిష్కారాలూ స్పెక్యులేషన్ కట్టిపెట్టండి. 27, 28 శుభవార్త ఆప్తసమాగమం.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ఈ వారంలో కుటుంబపరిస్థితులు తృప్తి ఉద్యోగాల్లో ఆటంకాలు కలిగించగలవు. కాని మీ శాంతస్వభావం కలగలుపుతనము మిమ్మల్ని కాపాడగలవు. ఇంట్లో భార్యా బిడ్డల ఆరోగ్యం బాగుగాయుండదు. వ్యాపార ఉద్యమాల్లో భాగస్థుల కలహాలు సహాదాయానికి ఆటంకం కల్గించగలవు. అల్పుల వల్ల విపుల జంతువులవల్ల కొంతభయం, బాధకలిగే సూచనలున్నవి. స్నేహితుల సహాయంపై ఆధారపడి ఏపనీ జరుపవద్దు శుభకార్య ప్రస్తావనలు అనుకూల 24 శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈ వారంలో 24 సాయంత్రం వరకూ మీ వ్యాపార ఉద్యమాలలో మీ నిర్ణయం ప్రకారం జరుపలేరు. అంతేకాక భాగస్థులతో వివాదాలు కలుగుతవి. 25, 26 ల్లో చిన్న ప్రయాణం ఆప్తసమాగమం తృప్తిని ఉత్సాహాన్ని కల్గించగలవు. వారాంతంలో పరిష్కారాలూ వ్రాతల ముగింపులూ లాభకరం మొత్తంమీద ఈ వారంలో ఎదురుచూపులే ఉండడంవల్ల మీ ప్రాపంచిక జ్ఞానం అభివృద్ధి పొందగలదు. పరిస్థితులలో కూడా అనుకూలత కల్గుతుంది. 25 శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు.)

ఈ వారంలో 26 సాయంత్రం వరకూ భారీగా వ్యాపారం స్పెక్యులేషన్ జరపడం తగదు. ఇతరుల మొగమాటానికై ఏమి జరిగినా, వెనుక విచారించవలసి యుంటుంది ఉద్యోగ నౌకరీల్లోకూడా తృప్తి యుండదు. మొత్తంమీద మానసికంగా ఎంత బాధయున్నా ఇతరులకు అగపడకుండా సహించుకొనగలిగిన ప్రజ్ఞ మీకు ఉన్నది. పుణ్యకార్యాలు తలపెట్టాలని. వారాంతంలో చిన్న ప్రయాణం ఆప్తసమాగమం.

కుంభం (ధనిష్ఠ 3, 4పాదాలు శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3, పాదాలు)

ఈ వారంలో పరిస్థితులు గత వారంలోకన్నా ప్రోత్సాహకరం కాగలవు. 22 పరిష్కారాలకూ 23, 24 ప్రయాణానికీ, ముఖ్యులను కలవడానికీ మేలు. కుటుంబ ఆర్థికపరిస్థితులలో చిక్కులేర్పడి మానసికంగా కొంత వ్యధకల్గుతుంది. కాని మిత్రసహాయంవల్ల అనుకూలమార్గాలు కల్పించగలుగుతారు. పుణ్యకార్యాలూ సుఖంగా నెరవేరుతవి. ఉద్యోగ నౌకరీలలో మార్పులకై ఎదురుచూస్తారు. దైవధ్యానం విడువవద్దు.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం ఉత్తరభాద్ర రేవతి)

ఈవారంలో ఒకటి పూర్తిగా నెరవేని ప్రయత్నాలు అనేకం జరిపి వదలుతారు. కాని తృతీయంలో గురుబలం ప్రతిపక్షుల వ్యూహాలను భంగపరచడాన్ని తగిన సహాయాన్ని ధైర్యాన్ని ఇస్తుంది. ఇతరులననుసరించి బాధ్యతతో కూడిన విశ్వాసం పెట్టుకొనవద్దు. 23, 24 ముఖ్యపరిష్కారాలకూ 25, 26 ప్రయాణానికి అనుకూలం, వారాంతంలో స్పెక్యులేషన్ పేకాట లాభించగలవు. 24 శుభవార్త.

గంటల పంచాంగం

సర్వజిత్ నం॥ ఆషాఢ శు॥ చవితి
1947 సం॥ జూలై 22 ఆది వారం
ఆ॥ చవితి ప 12 47 ఆశ్లే రా 9-6 వర్జ్య 8 ప 10.57 ల 12 24 వ.
శు॥ పంచమి జూలై 23 సోమవారం.
సో॥ పంచమి ప 10.0 మఘ సా 7-21 వర్జ్యం ప 8-13 ల 9-42 వ

బహిష్టు ఏహేతువునన ఆగిపోయినను, విరసమైన బుతుస్రవ రిని (గవర్న మెంటు రిజస్టర్డు) సేవించినచో ఒక రోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును. రూ 3/-
పురుషులకు ఒకరకమునకు పర్సత. రూ 2/ ఎల్లకాలము రూ 4-8-0. వి. పి. అదనం 13.
ఒలింబిజనము పిచ్చికాయవాపు, బారకాయ, ఒలింబిజము, వాతరోగము, వి. పిసీ. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, క్రమమే పోవును. రు 3 లోపిక మందు రూ 2/- వి. పి. అదనం 0-13-0.

మకరధ్వజ రసము	1 తు	రూ 8-0-0
చ్యవనప్రాశ టిన్ను	1 తు	.. 2-8-0
ద్రాక్షారిష్ట సీసా	1 తు	.. 2-8-0
అశోకారిష్ట ,,	1 తు	.. 2-8-0
సారివాద్యరిష్ట సీసా	1 తు	.. 2-8-0
దశనసంస్కార్ (పళ్లపొడి)		రూ 1/-

Kaviraj R. N. CHAKRAVORTY (F. I.)
Bhowanipore : : Calcutta 25
Stockist: APPAH & CO. 286, China Bazar Road or Esplanade. Madras

ఎగ్గివమా, ప్రణపములు, మొటిమలు పొక్కులు

మొటిమలు, పొక్కులు, క్రణములు నయమగుటకు జాంబక్‌ వాడుము.

Zam-Buk
జగద్విఖ్యాతమైన జాంబక్‌ను వాడుము.

ఒక ప్రాచీన వైద్యము
ఈ విధముగనే మంచి సమాచారములు విస్తరించుచున్నవి
ఉడ్ వర్డ్స్ గ్రైప్ వాటర్ బిడ్డలను బాగుగా రక్షించుచున్నది
WOODWARD'S
GRIPE WATER
keeps baby well
"పానులలో పోవాడు" గుర్తు అదే అసలైన వుడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్. కాబట్టి తమ బిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.
I-WWIII-117 TEL W. WOODWARD LTD, LONDON, ENGLAND

రూబీ సిరాలు
ఫౌంటెన్ కలములకు - వ్రాతకు
శ్రేష్ఠతకు దేశమంతటా విద్యావంతుల మన్ననబడసినవి
1. నిపుణులగు రసాయన వేత్తలచే తయారుచేయబడినవి.
2. గడ్డకట్టక కలములలో చక్కగ ప్రవహించును.
3. దీనితో వ్రాసిన అక్షరములు నీటితో చెరగవు. అక్షరములకు చక్కని మెరుగుండును.
4. పాళీలను తినవు - కలములలోని పాతమడ్డిని కూడ కడిగివేయును. అన్ని రంగులలోను 2,12,24, ఔన్సులలో దొరకును.
కావలసిన సరకులకు ఆర్డర్లను ముందుగనే పంపప్రార్థన. మేము తయారుచేయు ఇతరవస్తువులనుకూడ వ్రాసి తెలిసికొనుడు.
ది రిలయన్సు ట్రేడింగ్ కంపెని, తెనాలి.

రెక్సోనా అనగా "చర్మ ఆరోగ్యము" ... ఆరోగ్యమైన చర్మమనగా సౌందర్యము

రెక్సోనా మాత్రమే కేడిల్ అనే ఓషధితో మిశ్రమము చేయబడిన సబ్బు

రెక్సోనా అనగా చర్మ ఆరోగ్యము. ఆరోగ్యమైన చర్మమనగా సౌందర్యము. మనోహరమైన చర్మముయొక్క రహస్యము చర్మఆరోగ్యము. మరియు, మీ చర్మము ఆరోగ్యముగా లేనిచో, మీరు చక్కదనము పొందలేరు. ఈ సందర్భములో గొప్పదైనటువంటియు, త్వరగా మెరుగు పుట్టించేటటువంటియు, కేడిల్ అనే ఓషధితో మిశ్రమము చేయబడినటువంటియునైన రెక్సోనా చాల యుపయోగకరమైనది. అన్‌టిసెప్టిక్ అయి నటువంటియు, ఓదార్పు నటువంటియు, చర్మమును పోషించు నటువంటియునైన మానెంతో తయారు చేయబడిన ఈ ప్రత్యేకపదార్థము రెక్సోనాయొక్క త్వరగాకర్షైదు నురుగువలన, అతిసూక్ష్మమైన చర్మరంధ్రములలో లోతుగా కొనిపోబడి, మురికిని తేలగొట్టి, చర్మమును శుద్ధముగను, ఓదార్పుగను అందముగను, యుంచును.

చర్మ లావణ్యమునకు చర్మ ఆరోగ్యము పునాదియను విషయములో, రెక్సోనాయొక్క ఓషధి మిశ్రమమైన నురుగు చర్మసౌందర్యమును తప్పకుండ హెచ్చించును అను విషయములోను ఎంతమాత్రము సందేహములేదు.

పురుషులకు రెక్సోనా: రెక్సోనా స్త్రీలకొరకు మాత్రమే యేర్పరిన సబ్బుగాభావింప కూడదు. పురుషులకు కూడ ముఖ్యమైన సబ్బుయిదే. ఆరోగ్యవంతమైన చర్మము ప్రసాదించు ప్రకాశమానమైన ఆరోగ్యముయొక్క రూపునకు పురుషులు గర్వపడెదరు. చర్మఆరోగ్యము ఒక సంపత్తు. రెక్సోనాలోని కేడిల్‌యొక్క నయము చేయునటువంటియు, అన్‌టిసెప్టిక్ అయినటువంటియునైనగుణములు ఈసంపత్తును రక్షించును.

బిడ్డకు రెక్సోనా: రెక్సోనా యొక్క నిరపాయమైనశక్తి లాలించు నురుగు చంటిబిడ్డయొక్క లేతచర్మమును ఊఅదిం చును. రెక్సోనాలోని కేడిల్ చిన్న అవయవములను పగులకుండ, రేగకుండ రక్షించును. అత్యుత్తమమైనదే బిడ్డకు మంచిది.

• రెక్సోనాలోని కేడిల్ అన్‌టిసెప్టిక్ అయినటువంటియు, నయము చేయునటువంటియు, పోషించునటువంటియునైన నూనెలతో కూడినయొక ప్రత్యేక మిశ్రమము. పైనదాచెది మందు ఆకారములో ఈనూనెలు చర్మరక్షణకు విశేషముగా యుపయోగపడును.

రెక్సోనా మాత్రమే కేడిల్ అనే ఓషధితో మిశ్రమము చేయబడిన సబ్బు.

RP. 30-220-40 TL
REXONA PROPRIETARY LIMITED

HAZELINE SNOW
బర్రోస్ వెల్‌కమ్ అండ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, బొంబాయి.

సెంట్రల్ ట్యుటోరియల్ కాలేజి
(స్థాపితము : 1940)
అరండల్ పేట, గుంటూరు.
క్లాసులు:- మెట్రిక్యులేషన్, ఇంటర్, బి. ఎ, బి. ఎస్‌సి., పరీక్షలకు
ప్రత్యేకత :- నిపుణులైన విద్యాబోధ, వ్యక్తిగత ఆదరణ, స్కాలర్ షిప్పులు, లిమిటెడ్ సీట్లు, లబొరేటరి, హాస్టలు గలవు.
గమనిక { మెట్రిక్యులేషన్ ఎవరైనా చదవవచ్చును. / స్త్రీలకు ప్రత్యేక తరగతులు.
1947 జూన్ 2-న క్లాసులు తిరిగి తెరువబడినవి
వివరములకు:— కె. రాజా రావు, ప్రిన్సిపాల్.

త్వరగా స్టార్టు చేయుటకు
Exide BATTERIES

"స్వాన్" బ్రాండు దుస్తులు.
M.D.M.Co MADURA CLOTHINGS SWAN BRAND REGD
అన్ని డీలర్లవద్ద ఒకే ధరకు అన్ని రకముల దుస్తులు దొరకును.
ఏజంట్లు:
ఆర్యస్వాన్ ఏజన్సీస్,
బెజవాడ.

డాక్టర్లు ఎల్లప్పుడు పేర్కొను
వింకోలా
సుప్రసిద్ధమైన టానిక్
స్టాండర్డ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్ కలకత్తా

విజయమైన గారడి అద్దము
IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P. B. 61, LAHORE

కురియుజ
తామర
పవెల్సు లిమిటెడ్.
POWELLS LTD

ఉచితము : అమెరికన్ ఆటోమాటిక్ పిస్టల్ : ఉచితము
AMERICAN AUTOMATIC FREE
NO LICENCE REQUIRED
West End Traders (A.P.M.) P.B. 110, 330 Lahore

'పాకిస్థానే' తుది మాటకాదు

(3 వ పేజి తరువాయి)

పాకిస్థానకు వాయవ్య అగ్నేయ ఖండాలను కలిపే దారి హక్కు ఇవ్వటం మినహాగా, తక్కిన చేతనైన సహాయం అంతా కూడా చేసితీరాలి.

ఇట్లాంటి పద్ధతులతో, ఏర్పడిన విభేదాలు తొలగిపోయిన పరస్పర విద్వేషాలను, అంతరింపచేయుటానికి చాలా సంవత్సరాలు పట్టవచ్చును. కాని భావికాలంలో శాస్త్ర నేరుకొని తెలివిని బహిర్గతి, భారతదేశము, ప్రపంచమూ కూడా మళ్లీ సామాన్య పరిస్థితులలోకి రాగలిగినప్పుడూ, పాకిస్థాను హిందూస్థానులు కలిసిపని చేయాల్సిన అవసరం, చివరకు కలిసిపోవలసిన అవసరం కూడా గుర్తించగలుగుతాయని ఆశలు తిరిగి కలిగేట్టుగానే ఈ పద్ధతులున్నాయి.

ఈ రాబోయే పాకిస్థాన్‌లో కొందరు ముస్లిమేతరులు, హిందూస్థాన్‌లో లక్షల కొద్దీ ముస్లింలు జీవించవలసి ఉంటుంది. ఇల్లు అక్కపక్కనే ఉంటారు వేరే. జవాబులను పంపకం చేసుకోవటం సాగరికత గాదు. అట్లాంటివారి, మూలంగా ఆచార సాంప్రదాయాలవల్లా, ఆర్థిక సాంఘిక బాంధవ్యాలవల్ల, సంస్కృతులు, రక్తస్పర్శంవల్ల, ఇన్ని తరాల్లా ఒక్కటిగా ఉన్న జాతులకు, అనవసరమయిన విద్వేషం సృష్టి అయిందని బుజువౌతుంది పాకిస్థానలోని, సిక్కు, పార్సీ, హిందూ నివాసులు, హిందూస్థాన్‌లోని ముస్లిం నివాసులూ కూడా, తమ ప్రవర్తనలవల్ల ఈ గాయాలను మాన్పినవారై, స్నేహసంధి వర్గాలుగా సంచరిస్తూ, ఒక నూతన శ్రేష్ఠ మానవసంఘానికి నిర్మాతలుగా పనిచేయగలుగుతారు. అట్టిసేవ వారు చేయగల్గినవారు, తమ కొరకే కాక, భారతదేశానికి, సర్వ మానవకోటికీ కూడా తమ సేవచేయగల్గినవారౌతారు. మానవులు, కేవలం పశుప్రాయులుగా కొట్లాడుకొంటున్నా మృగాలు కారని అంతకన్నా ఉత్తములని, ప్రత్యక్షంగా భూలోకంలో బుజువు కనపర్చవలసిన అవసరం చాలా ఎక్కువగా ఉంది.

పాకిస్థాన్, హిందూస్థానులు, కోరుకొంటే, బ్రిటిషు కామన్వెల్తులో సభ్యులుగా ఉండవచ్చును. భారతీయులకిదింకో బాంధవ్యంగా మిగులుతుంది హిందూస్థాన్ల పాకిస్థాన్ల పరస్పర బాంధవ్యము లండన్ ద్వారా ఏర్పడుతుంది.

పాకిస్థాన్, బ్రిటిషు కామన్వెల్తు సభ్యత్వంలో చేర్చేందుకే జిన్నా కోర్తాన్నట్లు సామాన్యంగా భావించబడుతూంది హిందూస్థాన్ కోరి కేమిటో, ఇంకా తెలుసుకోవలసి ఉంది. పరిస్థితులు చిత్రంగా తయారయాయి. ఇంగ్లండు నుంచి వైదొలగేందుకు భారతదేశం ఏళ్ల తరబడి పోరాడింది. ఇప్పుడు ఇంగ్లండు భారతదేశాన్ని వదులుకొంటూంది గాని, ఉనికి నోటితో కొత్త బాంధవ్యాలు సూచిస్తుంది.

పాకిస్థాన్, బ్రిటిషు కామన్వెల్తులో ఉంటానేందుకు కారణాలు సాకు కనబడుతూనే ఉన్నాయి. పాకిస్థాన్ నాయకు లేవారూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి జైలు కెళ్ళుకొన్నవారు కారు, జమీందారీల రద్దు చేయడం లాంటి ఆర్థిక ప్రణాళికలుగాని, స్త్రీ స్వాతంత్ర్యము వయోజన విద్యవంటి, సంఘ సంస్కార ప్రణాళికలు గాని ఏనాడూ కావాలని దీక్ష పూనలేదు. బ్రిటిషు నిరంకుశ, ప్రభువులు, వలస దేశాలలో, అభ్యుదయ నిరోధకులనే తమ పక్షాలకు చేరదీసి, వారి మైత్రి అభిలషించారు. ఈనాడు, ఆ బంధాలు తెంపుకొనేందుకు ఉభయపక్షాలూ అయిష్టతనే చూసిస్తూన్నారు. ఏమైనా, చర్చిలు ఇంకా ఇంగ్లాండులో పలుకుబడి మిగిలే ఉంది. మళ్లీ అతడే ఎప్పటికో అధికారంలోకి వస్తాడని తప్పకలచే 'భారతీయులూ ఉన్నారు.

కాని భారతీయ వ్యూహం, అంటే హిందూస్థాన్, సంపూర్ణంగా స్వతంత్రమై పోవాలి. పోవలిస్తు బ్రిటిషు కామన్వెల్తునాపరే, పదులోని సంపూర్ణంగా స్వతంత్రమై ఉండాలి. ఎందు కంటే భారతీయులు స్వతంత్రంకోసమని తపిస్తున్నారు. పాకిస్థాన అభ్యుదయ యువకులు కూడా త్వరలోనే స్వాతంత్ర్యం కోసం తపించ మొదలుపెట్టారు. కనడా, ఆస్ట్రేలియాలు సంపూర్ణ స్వాతంత్ర్య దేశాలని నాకు తెలుసును. కాని హిందూస్థాన్, ఆదినిండే ప్రతిపత్తితో, సంపూర్ణ స్వతంత్రమైన హిందూస్థాన్ పరిచేసినట్లుగా, ఆసియాఖండైక్యతను పూనుకొని పనిచేయలేదు.

మానసికంగాకూడా, కామన్వెల్తులో ఉండటంవల్ల, హిందూస్థాన్ వెనుకబడిపోయి ఉంటుంది. రాజకీయంగా వేరుపడిపోయినప్పటికీ నూడా, హిందూస్థాన్ ప్రజల బాంధవ్యాలు, స్నేహవంతంగా సమీపస్థంగా ఉంటాయనే నేను నమ్ముతున్నాను.

ఈనాడు భారతదేశాన్ని విభజించవలసిన అవసరాన్ని గుర్తిస్తున్నా కూడా, విభజనమేది నాకు చాలా జుగుప్సకల్గిస్తూందని నేను చివరికి చెప్పకతప్పదు. ముఖ్యంగా ఈ విభజన మత భేదాల ఆధారంగా జరిగింది కాన, సవర్ణజాతి ద్వేషాలూ పెరుగుతాయన్న కారణంవల్ల వ్యాకేది చాలా అయిష్టంగా ఉంది. రాజకీయాలలో మతం పాలు లేనివారు, సంకుచిత జాతీయభావులు కాని భారతీయులంతా, ఇప్పుడు తమ సర్వశక్తులూ వినియోగించి, భారతదేశంలో అభ్యుదయ సంఘాలన్నిటినీ కూడగట్టుకొని భారత దేశాన్ని ఇరవైయొకటవ శతాబ్దంలోకి, ఎత్తి నడిపించటానికి, ముందంజ వేసి పూనుకోగలరని నేను చాలా విశ్వసిస్తున్నాను.

మతం భారతదేశాన్ని విభజిస్తుంది. కాని సాంఘిక అభ్యుదయ వాదులు, హిందూస్థాన్ పాకిస్థాన్లలో అతీతులను, ముఖ్యంగా యువకులను, ఏకం చేయవచ్చును. భారత రాజకీయ వివాదాలంలో పాకిస్థానే తుదిమాట కాదు.

గ్రంథసమీక్ష

చిత్రాంగద

(టాగూరురచన వు. విశ్వేశ్వర రావు గారి అనువాదం, వెల 1-8-0 నవరచనా ప్రచురణలు, మైలాపూరు)

మణిపురరాజవంశంలో పురుష సంతతి తప్ప స్త్రీ సంతతిలేని సంప్రదాయానికి విరుద్ధంగా జన్మించిన స్త్రీ శిశువు చిత్రాంగద. పురుష వేషంలో పురుషోచిత్య వీర క్రీడలతో కాలం గడుపుతూ యౌవనాగమనసమయంలో వనాంతరసీమలో, మృగయా వినోదంలో అడవులలో తిరుగుతూ, బ్రహ్మచారిగా ఉన్న అర్జునుని చూస్తుంది. అర్జునుని విభ్రమాన్ని నిరసనంగా తలపోసి, ఇన్నాళ్ళూ తను అర్జునుని కొరకై, జన్మ యిట్టి కొన్న జన్మము అంతా వృథా అయిందని విచారిస్తుంది. తనలో స్త్రీ పౌరుషత్వ లోపకారణంగా తనకీ విఘాతం సంభవించినదనుకొని, ఒక్క వత్సరమాత్రంగా ఉండే సంపూర్ణ సుందర యౌవన సుకుమారరూపం, మన్మథ వసంతుల సహాయ్యంతో సంపాదించుకొంటుంది. అర్జును నితో మధురంగా కాలం గడుపుతూ ఉండును కాని అర్జునుడు ప్రేమిస్తున్నది, మన్మథ దత్తమైన కృత్రిమరూపాన్ని కాని, చిత్రాంగదా రాకుమారిని కాదేమోనని కుమిలిపోతూ, సంవత్సరాంతంలో ఈ నిజం బయలుపడ్డ నాడు, ఇద్దరూ కూడా ఏ దుర్విధి పాలవుతారో అన్న భీతాహం ఆమె సుఖాన్ని కలుషితం చేసేస్తూ ఉంటుంది.

అర్జునుడు, పురుష వేషధారిణియై తన కానాడు కన్పించిన చిత్రాంగద రాకుమారి అంటే వ్యామోహం చూపి, ఆమె వృత్తాంతం తన ప్రేయసి నడిగి తెలుసుకొంటాడు. చివరకు ఆమె మన్మథదత్త వరానంతర దినమున తన స్వస్వరూపము అర్జునుని కాగిలించుకొంటుంది. "ఆనాటి మృగయాకేళిని ధరించిన రాకుమారి నేనే. కాని నేనే కాదు. ఆ నాటి నీయాజ్ఞ నన్ను ధన్యను చేసింది. ఆ తర్వాతనే వీరహృదయము ప్రాంతమ్ముకన్పిన స్వరూపమూ నేనే, కాని నేను కాను. దేవిని కాను. సామాన్య రమణిని కాను. నీ సహధర్మిణిగా స్వీకరించగల శీలాచిత్యంగలదాన్ని" అని తెలుపుకొంటుంది. అర్జునుడు ధన్యుడనని ఆమెను స్వీకరిస్తాడు.

టాగూరు శిల్పంలో ఈ ప్రేమగాథ అనురచితమై, హృదయానికి హత్తుకొంటుంది.

తెలుగున, వచనంగా నెలువడిన అనువాదాలకంటే, గీతికానువాదంగానే, ఈ లిరిక్ (Lyric) నాటిక వన్నె ఎక్కువ తెచ్చుకొంటేమోననిపిస్తుంది. విశ్వేశ్వరరావుగారు వైశిక్యాన్ని. యతిప్రాసనియమాలు ప్రబంధకాలంగా ఎంచిగడతేసుకోకుండా, ఆ కబరి మూలంవల్ల కూడా, ఈ చిత్రాభ్యాసకద మంచి సౌగుణం ఏర్పడేనేమోననిపిస్తుంది. వంగసాహిత్యమును సరిగా అనుసరించగలిగినందువల్ల, బంకిమ్ సమాసానికి వంగసాంప్రదాయంవల్ల కలిగిన సౌలభ్యం కూడా ఎల్లా ఉంటుందో రుచిచూపించారు. కథావస్తు జౌచిత్యాన్ని బట్టి అయితేనేమి, తెలుగులో మార్పులవల్ల నైతేనేమి, కావ్యం మళ్ళీ మళ్ళీ చదివి ఆనందించుకోదగి ఉంది.

* * *

"కరుణశ్రీ" రచనలు

దొరకుచోటు శ్రీ కృష్ణా బుక్ డిపో తెనాలి. ఉదయశ్రీ:- ఖండకావ్యములు సంపుటి. (వెల 1-4-0)

రచయిత శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిగారు. "కరుణశ్రీ" కవితానామంగా స్వీకరించుకొన్నారు. బుద్ధభగవానుని అవతారానుభూతికి ప్రమాణమైన కరుణరసాన్ని భగవానుని ప్రతీకగా ఊహించుకొని కవి తన కారాధ్య దైవముగా చేసుకొన్నారు.

ఈ ఖండకావ్యములలో కవితా సామగ్రికి కొరతలేదు. సరసోపమానం, అర్థగాంభీర్యము, శయ్యాలాలిత్యము, లలితభావ సంపదలు ఇత్యాదులన్నీ పుష్కలంగా కనుపిస్తాయి. పౌరాణికాల మొదలుకొని ఆధునిక కవులవరకూ అందరి పోకడలలోని ధ్వని సామ్యతలను, శయ్యాలాలిత్యాలను, ఈయన అలవర్చుకొన్నారు.

గౌతముని ప్రబోధమును నిష్క్రమణమును, ఖండగీతికలుగా వర్ణించారు. రాధ వియోగదుఃఖమును, మాధవుని సమక్షమున తన్నర్పించుకొనుటలో చెందెడి పారవశ్యమును ఖండికలుగా వర్ణించారు.

ఊర్మిళాకుమారి, ధనుర్భంగము, కుంతీకుమారి తపోభంగము, మొదలైన పురాణ ఘట్టాలలో, వ్యక్తిగానసిక చిత్రణాలకై ప్రయత్నించారు. వీరికవిత్వంలో శరీరరంపదకు లోటేమాత్రమూ ఉన్నట్లు కనిపించదు. కాని వస్తుచిత్రణంలో గాని, వివేకంలో గాని "గజపోంనితి కిని నిడగ్గుమట శ్య"అని పోతనతో వీరు పంథానించిన సహజత్వము విశిష్టంగా ప్రస్ఫుటం కాదేమో ననిపిస్తుంది. వీరి పద్యాలు వింటున్నప్పుడల్లా, అజ్ఞాతంగా, పూర్వ, ఆధునిక కవులు, శయ్యలు, భావాలు, వెనుక వెనుకగా తారాడుతున్నాయా అన్నట్టుంటుంది.

కవిత్వంలో మాధుర్యం మెప్పుదగానే ఉంటుంది.

విజయశ్రీ

(వెల 1-0-0) కేవలం పాండిత్యం, శబ్దగాంభీర్యసంపదలతో, తిక్కన భారత ఘట్టాలకు మెరుగుపెట్టించ ప్రయత్నించటం సాహసమేమోనని వీరి "విజయశ్రీ" చదివితే అనిపిస్తుంది. భారతవ్యక్తుల శీలాలను సంపూర్ణంగా, అవగాహన మొనర్చుకొని, మరల ప్రత్యక్షమొనర్పగల్గటం కష్టం. సంధి రాయబారానంతరము, పాండవకూటంలో యీకావ్యంలో వర్ణించిన సంఘటనకూ మన స్తత్వాలకూ కూడా తిక్కన భారతకథలోని సంపూర్ణవ్యక్తి చిత్రాలు అడ్డువస్తాయి. ధర్మరాజు భీరువుకాదు. యుద్ధంతప్పదని తెలిసినవాడు స్థిరచిత్తంతో కార్యక్రమానికి సాగాడు. ద్రౌపదికి రాయబారప్రయత్నములు విఫలమైనవని తెలిసాక పతులపై క్రోధంకన్నా తనబాగు "మారిటినోరి" వారయి లోందరపడక, "నాని భుజశక్తిను చెడగొట్టుకోకుండాకే, తన అభీష్టమార్గంలోకివచ్చారనే, గౌరవంకూడా ఎక్కువవుతాయన్నట్లు భావన కలిగేటట్లు, తిక్కన ద్రౌపదీశీలాన్ని చిత్రించాడు. కీచకవధవిషయంలో ద్రౌపది తన తొందరపాటుకు పశ్చాత్తాపమే భీముని ముందు వెలిబుచ్చుతుంది. కాని తన అభీష్టమాత్రం నెరవేరలేని ఆశనేపు పట్టుదల సూచిస్తుంది. నెరవేరిన వాడు ఆమె కన్నా సుకుమారాలు ప్రతిగౌరవాన్వితయైన యువతే కనుపించదు.

విరాటుని యుద్ధసమయంలో వచ్చిన వైరాగ్యం పిరికితనంగాదు, అట్లాంటిది కాక బంధుకృత్యరూపంలో వ్యక్తీకరణమయిన ధర్మదీక్షత్వం కనుక నే ధర్మాల సంఘటితమయిన శ్రీకృష్ణుడు, ధర్మనిర్వచనాలలోని ఉత్కృష్టానుత్కృష్టతలను, సత్యమార్గాన్ని చూపేందుకు భగవద్గీతా తత్వం బోధ చేయవలసివచ్చింది. ఎదిరిబలానికి జడిసిన ఉత్తరుని కృష్ణుని బోధ అక్కర్లేదు. ఈ విషయం గ్రహించీ కూడా మధ్యమధ్య పిరికిపందవు రెచ్చగొట్టినట్లు అర్జునిని కృష్ణునిచే రెచ్చగొట్టించటానికి

"గాండివమ్మునతో కిట్టల
కొట్టుకొందుమా,
కోసి దూర్చిస్తున రమ్ము న్యాకకకు"

అన్న పద్యాలలో వంటి వాక్యాలు కొన్ని కొంత పాత్రపోషణకు విఘాతం కలిగిస్తాయేమో ననిపిస్తుంది.

మొత్తంమీద కవిత్వం చాల బాగుంది. పద్యాలు శయ్యలు మృదువుగా ఊయలలూపుతున్నట్లుంటాయి. వ్యక్తిచిత్రణము, మానసికపరివర్తనాలు, సన్నివేశవిస్తృతిలు, ఇదికూడా రసమయంగా సహజ భావనాబలంచేత వీరు చిత్రించ బూనుకొంటే, ఇంకా చక్కని కావ్యాలు ఆశించవచ్చుననిపిస్తుంది.

అరుణకిరణాలు :

(12 అ.) వీరిగేయాలు. కాని వృత్తాలు కావ్యఛందాలే, వీరి కలంనుంచి గేయాలకన్నా సొగసుగా వెలువడుతాయని అనిపిస్తుంది.

కరుణామయి :

(వెల 1 రూ) శాలికాసంఘ ప్రదర్శనయోగ్యంగా, లలితంగా రచించిన చిన్న నాటిక. కథావస్తువు లలితంగాను, కాస్త కరుణ పుట్టించేదిగాను, పెద్ద తికమకలకై ప్రాకులాడు మండేదిగాను ఉంటుంది.

గ్రంథ స్వీకారము

అశ్విని వైద్యపుస్తకములు

1 నాడీ మీమాంస వెల 0-12-0.

2 ఆయుర్వేద అను భూతి యోగావళి వెల 1-0-0

3 ఇంగ్లీషు ఔషధ గుణదీపిక వెల 1-0-0

మూడు పుస్తకములకు గ్రంథకర్త జి. వి. నరసింహాచార్యులు. పట్టిపట్టు డాక్టరు (బదరు), చీరాల.

నీ యౌవనస్వాస్థ్యాన్ని సుందరస్వరూపాన్ని నిలకట్టుకో
బైల్ బీన్సు
BILE BEANS
క్రొంగ్రొత్త ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయి
ఏజంట్లు: మెసర్సు దాదా అండ్ కంపెనీ

కంట్రోలు ధరల కన్న చౌక
కొలది వస్తువులు మాత్రమే కలవు.

పార్కరు '51' గోల్డు క్యాపు	రు. 6[illegible]
,, '51' సిల్వరు క్యాపు	రు. 48
,, బ్లూ డైమండ్	రు. 34
ఎవర్ షార్పు ...	రు. 16
,, స్కైలైనర్	రు. 22
,, లైఫ్ టైం గోల్డు క్యాపు	రు. [illegible]
ప్లాక్ రు. 13, మేలిరకం	రు. 19
గోల్డు క్యాపుతో 'వంపెర్'	రు. 18.8
స్పోర్టు ఫోర్సు, రీజెన్సీ	రు. 5.8
అమెరికన్ చౌకరకపు కలాలు:—	
బంగారుపూత పాళీతో	రు. 4.[illegible]
మేలిరకము ...	రు. 6.1[illegible]
సాలిడ్ గోల్డు పాళీతో	రు. 7
మేలురకము ...	రు. 12
బ్యూటీ కెస్ (రెగ్యులర్) పెన్	రు. 5.8
,, బంగారు పాళీతో	రు. 9

గాల్లు పోదిగిన గడియారములు
ప్రతిదీ 8 ఏళ్లు పూచీ

క్రోమ్ కేస్	రు. 3[illegible]
,, 7 రాళ్లతో	రు. 41
,, 15 రాళ్లతో	రు. 6[illegible]
రోల్డుగోల్డు (10 ఏళ్ల గ్యారంటీ)	రు. 72
,, 7 రాళ్లతో	రు. 60
,, 15 రాళ్లతో	రు. 85
15 రాళ్లతో మేలురకము	రు. 9[illegible]

పోస్టేజి అదనము.
YOUNG INDIA WATCH CO
1/2 Post Box No. 6744, Calcutta

నెరసిన వెంట్రుకల ఔషధము
రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేదచికిత్సల్లని, దంతు మార్పు శాశ్వతము. వెంట్రుకలు నలుపు చేయును. గుణం కానిచో, సొమ్ము వాపసు చేయబడును. తెలుపు కొంచెమై యుండిన రూ 2-8-0 మధ్యరకమై యుండిన రూ 3-8- పూర్తిగా యుండిన రూ 5-0-0.
గమనింపు:—ఇది మెదడుకు కూడా మంచి పోషకము.
Bharat Kalyan Aushadhalaya,
No. 18, P. O. Katri Sarai, (Gaya

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
Kaviraj M. BHATTACHARYA, (A. P.)
Kavya-Vyakarantirtha Vishagacharya
No. 120/1 Upper CircularRd. Calcutta.

డెంటానిక్
విశ్వవిఖ్యాత పళ్ళ పొడి
DENTONIC ANTISEPTIC TOOTH POWDER
BENGAL CHEMICAL
Calcutta Bombay

చిత్రకోట ఆశ్రమ-ఔషధి
Shree Mahatma Mauni Baba, Ayurvedic Ashram,
Chitrakot (Dist. Banda) U. P.

SONGSTER

వి. వి. రాజన్ అండ్ కంపెనీ వారి
R. S.
వి. వి. రాజన్ అండ్ కంపెనీ, Arkonam,
లకోటా ప్రశ్నలు

హరిజనాభ్యుదయా నికి పంచవర్ష ప్రణాళిక

ప్రత్యేకసంఘ నియామకం

చెన్నపురి, జూన్, 19: హరిజనుల సర్వతోముఖాభ్యుదయానికై ఒక పంచవర్ష ప్రణాళికను రచించుటకుగాను మంత్రి శేషుల హార్మయ్యగారి అధ్యక్షత క్రింద ఒక సంఘాన్ని మద్రాసు ప్రభుత్వం నిర్మించింది.

హరిజనుల నిమిత్తం గృహనిర్మాణానికై భూములను సేకరించుట, మంచినీటి బావులు, సాధారణ ప్రజారోగ్య సౌకర్యాలు, ఉచిత విద్యాబోధ మొదలగు సమస్యలను, హరిజనాభ్యుదయానికై ప్రత్యేకించబడిన కోటి రూపాయలను ఖర్చు పెట్టు విధానమును ఈ సంఘం పరిశీలించగలదు.

ఈసంఘం నివేదికను తయారుచేసి ఆగస్టు 15 లోగా ప్రభుత్వానికి సమర్పించవలసియున్నది. ఆతర్వాత హరిజనాభ్యుదయ కార్యాలలో ప్రభుత్వానికి సలహా ఇచ్చుటకుగాను ఈసంఘం స్థాయీ సంఘంగా ఉండగలదు.

తమిళనాడు హరిజనసేవక సంఘ కార్యదర్శి శ్రీ యస్. యన్. గోపాలస్వామి గారు సంఘానికి కార్యదర్శిగాను, ఈ క్రింది వారు సభ్యులుగాను నియమింపబడిరి: నవాబ్ బహదూర్ వి. భావన్నయ్య గారు, ప్రొఫెసరు వి. యస్. మూర్తి, శానర్, తీర్థకర్, గోపాలకృష్ణ, వి. ఐ. మునిస్వామిపిళ్లై, పి. సుబ్బయ్య, యం. హనుమంతదాసు, ఏ. వేదరత్నం పిళ్లై, సి. సుబ్రహ్మణ్యం, కె. సుబ్రహ్మణ్యం, కూనంటి బాపినీడు, శ్రీమతి కమల శివసుబ్రహ్మణ్యం గార్లు.

హరిజన విద్యార్థి వసతిగృహాలు

చెన్నపురి, జూన్, 20: ఈసంవత్సరం హరిజన విద్యార్థి వసతిగృహాలలో అర్హతలున్న ప్రతివిద్యార్థికీ [illegible] మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీకృష్ణమందిరంపై ఉత్తరాదిమఠాధిపతి

చెన్నపురి, జూన్ 20: [illegible] శ్రీకృష్ణమందిరంపై [illegible] మద్రాసు హైకోర్టులో [illegible]

పల్లెటూళ్ళలోకూడ కార్మికులకు వంటేరల నిర్మాణ పథకాలు

చెన్నపురి, జూన్ 20: [illegible]

పల్లెప్రాంతాలలో నీటివసతి స్కీములు

చెన్నపురి, జూన్ 20: పల్లెప్రాంతాలలో నీటివసతి [illegible]

రాజమండ్రి అగ్నిబాధితులకు సహాయ నిధి [illegible]

రాష్ట్రాల్లో మంత్రి నివాసము మార్పు

ఉమ్మడికుటుంబ పన్ను 1 నుంచి 1½% పెంచే ఆలోచన

చెన్నపురి, జూన్ 20: మద్రాసు ప్రభుత్వం [illegible]

బెజవాడకు వంటచెరకు సప్లయి

చెన్నపురి, జూన్ 20: బెజవాడలో వంటచెరకు కొరత ఏర్పడినందువల్ల హైదరాబాదునుంచి నెలకు 50 వేగన వంటచెరకును దిగుమతిచేయుటకు మద్రాసు ప్రభుత్వం తరఫున సివిల్ సప్లయిల డిప్యూటీ కమీషనరు ఏ. అలీఖాన్ హైదరాబాదు ప్రభుత్వంతో రాయబారం జరిపిరి.

హైదరాబాదు సంస్థానంనుంచి వంటచెరకు ఎగుమతిని నిషేధించినందువల్ల ఇట్టి కొరత ఏర్పడింది. రాయబారాలవల్ల ప్రస్తుతం 50 వేగనులకాక ఇంకా మరికొంత సరుకును బెజవాడకు సప్లయి చేయుటానికి హైదరాబాదు ప్రభుత్వం అంగీకరించిందని తెలియుచున్నది.

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనగలదు

చెన్నపురి, జూన్ 21: చెన్నరాష్ట్రములో జరుగబోవు మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనవలెనని కమిటీ కాంగ్రెసు కమిటీ నిన్న నిర్ణయించింది. కమిటీలోని జిల్లా స్థానిక కాంగ్రెసు సంఘాల అధ్యక్షులను, కార్యదర్శులను జూలై 13, 14, 15 తేదీలలో సమావేశపరచవలెనని కూడా నిర్ణయించింది.

రైతుల నిమిత్తం పల్లె బ్యాంకులు

చెన్నపురి, జూన్ 20: రైతుల ప్రయోజనార్థం పల్లెప్రాంతాలలో, ముఖ్యంగా డెల్టా ప్రాంతాలలో పల్లెబ్యాంకులను పరిమిత ఋణబాధ్యతపై (లిమిటెడ్ లయాబిలిటీ) స్థాపించవలెనని మద్రాసు ప్రభుత్వ సహకారశాఖ యోచించుచున్నది. అయితే వడ్డీ వ్యాపారులు బ్యాంకులలో పెట్టుబడి పెట్టుటకు [illegible]

మొదటి బ్యాంకు [illegible] సహకార [illegible] రాజమండ్రి [illegible] రు. 35,000 పెట్టుబడి ధనం చేర్చబడింది.

ప్రజారోగ్య సలహా సంఘం

ఆరోగ్యమంత్రి ఎ. బి. శెట్టిగారి [illegible]

విద్యా సలహా సంఘం

విద్యా సలహా సంఘం జూలై 28 వ తేదీ మద్రాసులో [illegible]

వన్రులపై కంట్రోల్ రద్దుకారాదని మద్రాసు ప్రభుత్వాభిప్రాయం

చెన్నపురి, జూన్ 19: వస్త్రాలపై [illegible]

మినిస్టీరియల్ ఉద్యోగుల సమావేశం

చెన్నపురి, జూన్ 19: మినిస్టీరియల్ ఉద్యోగుల [illegible] జూన్ 28, 24 తేదీలలో [illegible]

పల్లవరం క్వారీ కార్మికుల సమ్మెనోటీసు

చెన్నపురి, జూన్, 19: [illegible]

లండన్ కామన్వెల్తు సూపరిన్

చెన్నపురి, జూన్ 19: [illegible]

నగరంలో సినిమాలు

పారగన్—'[illegible]'
వెల్లింగ్టన్—'నామ్ జా...'
స్టార్—'[illegible]'
ప్రభాత్—'[illegible]'
బ్రాడ్వే—'[illegible]'
కినిమా సెంట్రల్—'[illegible]'
[illegible]—'[illegible]'
క్రౌన్—'[illegible]'
సరస్వతి—'జనక్ ప్రతాపన్'
Casino—'Nobody Liver for Ever'
Midland—'The Imperfect Lady'
Minerva—'Devotion'
New Elphinstone—'The Outlaw'
New Globe—'Home Sweet Homiside'
Roxy—'Courage of Lassie'

నాగయ్యగారికి సన్మానం

[illegible]: శ్రీ చిత్తూరి నాగయ్యగారికి [illegible] వారంలో ఇక్కడ సన్మానం చేశారు. [illegible] సాహిత్య ప్రచారక సంఘం, [illegible] లిటరరీ అసోసియేషన్ [illegible] ఇతరులు శ్రీ నాగయ్యగారి కళా సేవను ప్రశంసిస్తూ సన్మాన పత్రాలు సమర్పించారు, విందులు చేశారు.

[illegible]

నేతాజీ టూరింగు టాకీస్ ప్రారంభోత్సవం

[illegible]

సువర్ణలత పిక్చర్స్

"సువర్ణమాల"

[illegible] భూమిక కొరకు కొత్తయువకుని, లింగమూర్తిగారిని బుక్ చేశారు. చెన్నపట్నం రెస్ట్ టాకీస్, స్టూడియోలో తీస్తారట ఈ ఫిలిం.

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 20: జూలై 36 62/36 70 అక్టోబరు 31 63/31.64 డిసెంబరు 30.52/30.72 జనవరి 30.06/30 06 మార్చి 29 98/29.98 మే 29.38/29 38 జూలై 28 40/28.40 అక్టోబరు 26 40/26.40.

మిడ్లింగ్ బజారు	38.10
అక్టోబరు (గరిష్టధర)	31 98
(కనిష్టధర)	31 47

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం ధర	31.85
నిన్న	31.88
ముగింపు ధర	31 62
నిన్న	31 87

ఎప్పుడైనా దగ్గు వచ్చినప్పుడు
పెప్సు బిళ్ళలు కొనండి
PEPS

కావలెను
చౌకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, ... 1947–వ సం||లో ...
FEDERAL INDUSTRIES.
No. 330, Labore.

Din Rakshak Aushadhalaya
Kaviraj M. SAVYATIRTHA, 70, Cornwallis Street, Calcutta.
"చంపకి రేచని" "Chembaki Rechani"
సంతాన నిగ్రహం
"దంపతి సఖి" 'Dampati Sakha'

Have you tried?
TAGWAR KASTURI
Certified by H.E.H. THE NIZAM GOVT.

కావలెను
గార్డు మొదలు ఉద్యోగాలకు ... మద్రాసు 21.

(సం) డి. ఎం. ఖాన్ సాహెబ్, క్రిస్టియన్ హాల్.

మహాచందనాది తైలము
తలనొప్పి, కీళ్ళనొప్పులు, కండ్లఎరుపు ...
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

గనేరియా మిక్చర్
సుగరోగములను ... 3.0.0
దుర్గా మెడికల్ హాల్, బెజవాడ.

Banish RINGWORM
SAPAT LOTION
SCABIES GO IN FEW DAYS

మా చేనేత
చీరలు
దోవతులు
తెల్లతానులు
(40 నుంచి 80 నెంబరు నూలు)
మీ ఆర్డర్లు ప్రశంసింపదగిన ...
PALANI SOURASHTRA WEAVERS' CO-OPERATIVE PRODUCTION & SALE SOCIETY LTD.,
PALANI.
N. B.:—

నమ్మకముగా
గ్యారంటీ ఇవ్వబడిన కలముసే ఎంపుకోండి
Waterman's
వాటర్‌మన్స్ కలాలు, పెన్సిళ్లు, సిరాలు
వాటర్‌మన్స్ సిరా, గడ్డకట్టుకోదు
వాటర్‌మన్ పెన్ కం|| లి|| "ది పెన్ కార్నర్" 41 కింగ్స్‌వే, లండన్ డబ్ల్యు సి. 2.

ఈస్టరన్ లైఫ్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
(హెడ్ ఆఫీసు: కరాచి)
దీనిలో జీవితభీమాచేసి కుటుంబమునకు తగినంత రక్షణ పొందుడు.
ఈ క్రింది కనుబరచిన ముఖ్యాంశముల గమనికవలన ఈస్టరన్ లైఫ్ కొన్ని ఇతర జీవితభీమా కంపెనీలకన్న త్వరలో ప్రజాదరణబొంది శరవేగమున వృద్ధి బొందుచున్నది. 100% పట్టాదారులకు భద్రత - ఆర్థిక సౌష్ఠవము - ఆకర్షణీయమగు సరిక స్కీములు - చౌక ప్రీమియం రేట్లు - సత్వరమగు న్యాయమైన క్లెయిమ్ పరిష్కారములు - చిక్కులులేని ధారాళమైన పట్టా నిబంధనలు అపూర్వమైన మితవ్యయముతో కూడిన కంపెనీ మానేజిమెంటు.
అర్హతగల, పలుకుబడి సమర్థతగల యువకులకు కంపెనీ డెవలప్‌మెంటు స్కీముక్రింద, గొప్ప అవకాశములు.
ప్రాతినిధ్యము వహింప నిజముగా సమర్థత, పలుకుబడిగలవారు ఏజంట్లుగా పనిచేయుటకు, ఆకర్షణీయమగు ధారాళమైన షరతులమీద కావలయును.
ఇండియా అంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు
వివరములకు:
టి. యం. పిళ్లై, డివిజనల్ ఏజన్సీ మేనేజరు, 7, కొండిశెట్టివీధి, జి. టి. మద్రాసు.
డాక్టరు యం. వి. సుబ్బారావు, యిన్స్‌పెక్టరు ఆఫ్ ఏజన్సీస్ (ఆంధ్ర), బాజరు పేట, తెనాలి.

శ్రీకాకుళం మర్కంటైల్ కార్పొరేషను లి||
రిజిష్టర్డు ఆఫీసు - భైరి శింగుపురం
ఇండియన్ కంపెనీస్ ఆక్టు VII 1913 అనుసరించి రిజిష్టరీ కాబడినది.
ఆథరైజుడు కేపిటల్ 3,00,000
ఫస్టు ఇస్యూ 50,000
డి. వి. రామభద్రరాజుగారు, రిటైర్డు తహశీల్‌దారు, చైర్మన్.
సదరు కంపెనీ తాలూకు షేర్ సబ్‌స్క్రిప్షను లిస్టు యీ నెల 14 తేదీని మొదలు కాబడి జూలై 8వ తేదీ వరకు తెరువబడియుండును. షేరు హోల్డర్లుగా చేరగోరువారు మీద వ్రాసిన రిజిష్టర్డు ఆఫీసునుండి ప్రాస్పెక్టస్‌ను ఉచితముగా పొందవచ్చును.
భైరి సింగుపురం పి. ఒ. తేది 18-6-1947.
బొంతా కృష్ణమూర్తి, మేనేజింగ్ ఏజంటు.

ఫేమస్ పిక్చర్సు
వారి మొదటి ప్రొడక్షన్
నర్గీస్
[illegible] చిత్రాన్ని నిర్మించుచున్నారు.
మేరా - సోహాగ్
కమలా కోట్నీస్, సులోచనా ఛటర్జీ, ...
(బెంగుళూరు - ప్రభాత్‌లో రాబోవు మార్పు)
ఫేమస్ పిక్చర్సు, బెంగుళూరు సిటి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras